


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం 23 డిసెంబర్ 2022

## మీ సమస్యేంటి?



- సమన్వయ సాధనకు ఏం చేయాలి?
- కాంగ్రెస్‌ను గెలిపించేందుకు వ్యూహం ఏంటి?
- రాష్ట్ర నేతలను ఆరా తీసిన దిగ్విజయ్ సింగ్
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో గంట భేటీ
- రాజకీయ వ్యవహారాలు, ఎగ్జిక్యూటివ్ కమిటీల
- సభ్యుల నుంచి అభిప్రాయాల సేకరణ
- ఉదయం నుంచి రాత్రి వరకూ సమావేశాలు
- దిగ్విజయ్‌ను కలిసిన సీనియర్ నేతలు
- ఠాగూర్, పీసీసీ చీఫ్ రేవంత్‌పై ఫిర్యాదు
- వలస నేతలనడంపై బాధపడ్డామన్న సీతక్క

వివరాలు 2 లో..

## ఆంధ్రాకూ కేసీఆరే ఆశాకిరణం



ఆయన ధైర్యంగల్ల తెలుగు బిడ్డ.. దార్శనికుడు
తెలంగాణ ప్రగతి నమూనా ఏపీలోనూ రావాలి
రెండు కులాల వైరంతో ఆంధ్రా వెనుకబడి పోయింది
ఇది నాయకుల సమస్య కాదుబీ సమాజం సమస్య
బీఆర్ఎస్ ఎజెండాతోనే ఏపీ ప్రజలకు సంక్షేమం
పీ ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ప్రతినిధుల ఆకాంక్ష
బీఆర్ఎస్‌తో పనిచేసే అవకాశం ఇవ్వాలని వినతి
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఏపీ ప్రతినిధుల భేటీ
కృష్ణా, గుంటూరు జిల్లాలనుంచి తరలుతున్న నేతలు
సంఘీభావం తెలుపుతున్న పాత, కొత్త నాయకులు
మంత్రి నిరంజన్‌రెడ్డితో కర్ణాటక నేతల సమావేశం
ఇంద్రకరణ్ సమక్షంలో చేరిన మహారాష్ట్ర ప్రతినిధులు

'అబ్ కీ బార్ కిసాన్ సరార్' అంటూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఇచ్చిన నినాదం పలు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తున్నది. దేశంలో గుణాత్మక మార్పు రావాలంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చిన పిలుపు అనేక మంది నాయకులను కదిలిస్తున్నది. తెలంగాణలో **ముఖ్యమంత్రి కేసీఆర్ తెచ్చిన ప్రగతి**- పథకాలు వివిధ రాష్ట్రాల ప్రజలను ఆకర్షిస్తున్నాయి. ప్రగతి కోసం, పరివర్తన తెచ్చే నాయకుడి కోసం ఎదురు చూస్తూ ఉన్న వివిధ సామాజిక వర్గాలు ఇప్పుడు కేసీఆర్ వెంట నడవడానికి బారులు తీరుతున్నాయి.

వివరాలు 2 లో..

### ఎమ్మెల్యేల కొనుగోలు కేసు..

## ఈడీ చక్రబంధం

పోలీసుల ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈసీఐఆర్ నమోదు
నందు విచారణకు నాంపల్లి కోర్టులో పిటిషన్.. ఈడీ ముందుకు 'మాణిక్‌చంద్' అభిషేక్
తెరపైకి ఎమ్మెల్యే రోహిత్ తమ్ముడు రితీష్.. మిగిలిన ముగ్గురు ఎమ్మెల్యేలపైనా నజర్!

వివరాలు 2 లో..



### కొలీజియం వ్యవస్థలో

## పారదర్శకత లేదు



నిష్పాక్షికత, సామాజిక వైవిధ్యం కరువు
ఈ విషయమై అనేక వినతులు వస్తున్నాయి
రాజ్యసభకు తెలిపిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

వివరాలు 2 లో..

## చెప్పు దెబ్బలకు నేను రెడీ:- బండి సంజయ్

- సెస్ ను ముంచిన నాయకున్నే కేటీఆర్ పక్కన పెట్టుకున్నారు
- బి.ఆర్.ఎస్ అంటే బందిపోట్ల రాష్ట్ర సమితి
- సెస్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించండి

-రాజన్న సిరిసిల్ల జిల్లాలో సెస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్



**సిరిసిల్ల ప్రతినిధి రాజు డిసెంబర్ 22/న్యూస్ తెలంగాణ:-** టిఆర్ఎస్ అంటే బందిపోట్ల రాష్ట్ర సమితి అని ఆ పార్టీ దివాలా కంపెనీ అని ఎద్దేవా చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ సభ్యులు అహంకారంతో మాట్లాడతారని, ఎమ్మెల్యే కవిత ధర్మపురి అరవింద్ ను నన్ను కేటీఆర్ చెప్పుతో కొడతామని ప్రకటనలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నా తలను ఆరు ముక్కలుగా నరుకుతామని అన్నారు. నా తల నరికిన పర్వాలేదు,చెప్పుతో కొట్టిన పర్వాలేదు,కానీ తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్, ఇండ్లను ఇవ్వండి, అదేవిధంగా ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వండి, అప్పుడు నా తల నరుక్కుంటా, చెప్పుతో కొట్టుకుంటాను, అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మంత్రి కేటీఆర్ కు కేసిఆర్ కు సవాల్ విసిరారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో గురువారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... జాతీయ పార్టీగా మారిన బి.ఆర్.ఎస్ మళ్లీ టిఆర్ఎస్ పార్టీ పేరు పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తున్నారని

వివరాలు 2 లో..

## జీరో కొవిడ్ పోయె.. కోట్ల కేసులొచ్చె..



చైనాలో కరోనా విశ్వరూపానికి కారణం అదే లండన్, డిసెంబరు 22: కరోనా.. ప్రపంచం మొత్తాన్నీ రెండేళ్లపాటు వణికించిన ఆ మహమ్మారి కథ ఒమైక్రాన్‌తో ముగిసిపోయిందనుకున్నాం! కంటికి కనిపించని వైరస్ దెబ్బకు కుదేలైన ప్రపంచదేశాల ఆర్థిక వ్యవస్థలన్నీ ఇప్పుడిప్పుడే ఒక గాడిన పడుతున్నాయి. ఇలాంటి తరుణంలో.. కరోనా పుట్టినిల్లు, 'జీరో కొవిడ్ పాలసీ'తో ఆ మహమ్మారిని రెండేళ్లపాటు అణచిపెట్టి ఉంచిన చైనాలో మాత్రం ఆ వైరస్ అల్లకల్లోలం సృష్టిస్తోంది! 2021లో వచ్చిన డెల్టా వేవ్‌లో ప్రపంచాన్ని అట్టుడికించినప్పటి వాతావరణం ఇప్పుడు చైనాలో

వివరాలు 2 లో..

## బీజేపీతో పొత్తుకే బాబు డ్రామాలు

ఆయన పాలనలో తెలంగాణకు తీరని అన్యాయం: హరీశ్
ఆంధ్రా పార్టీల నేతలంతా బీజేపీ వదిలిన బాణాలే
మోదీతో ఒప్పందం చేసుకునే తెలంగాణకు బాబు: గంగుల
చంద్రబాబు సభకు ఏపీ నుంచి జనాలు: పువ్వాడ
బీజేపీ పంపుతున్న నేతల జాబితాలో బాబు: శ్రీనివాస్‌గౌడ్
ఒక్క బిల్డింగ్ కట్టి నేనే అభివృద్ధి చేశానంటే ఎలా: సబిత
చంద్రబాబు రాజకీయాలు ఇక్కడ నడవవు: కవిత

వివరాలు 2 లో..



# ఆంధ్రాకూ కేసీఆరే ఆశాకిరణం



హైదరాబాద్, డిసెంబర్ 22 : 'జై భారత్' అంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రవచిస్తున్న విధి విధానాలు, అభివృద్ధి లక్ష్యాలను దేశవ్యాప్తంగా ఆసక్తిగా గమనిస్తున్న పలువురు సామాజికవేత్తలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల ప్రతినిధులు, రాజకీయ నాయకులు కేసీఆర్‌ను కలుస్తామంటూ సందేశాలు పంపుతున్నారు. బీఆర్ఎస్‌లో చేరడానికి ఉత్సాహపడుతున్నారు. పొరుగు రాష్ట్రం, సోదర తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ వ్యాప్తి అన్ని జిల్లాల్లోనూ అలజడి సృష్టిస్తున్నది. అభివృద్ధి ఎజెండాలేని వ్యక్తిగత వైర రాజకీయాలతో ఏపీ గబ్బుపట్టిపోతున్నదని ఆవేదన చెందుతున్న పలువురు క్షేత్రస్థాయి నాయకులు కేసీఆర్‌ను కలిసేందుకు, బీఆర్ఎస్‌లో చేరేందుకు బారులు తీరుతున్నారు. ప్రస్తుత రాజకీయాల తీరుతో విసిగిపోయి దూరంగా ఉన్న పాత నాయకులు, మార్పు కోసం, ఏపీ అభివృద్ధి కోసం రాజకీయాల్లోకి రావాలని భావిస్తున్న కొత్తవారు బీఆర్ఎస్‌లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇందు లో వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రతినిధులు, చేతి వృత్తి సంఘాల నాయకులు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన పలువురు బీసీ కులాల నేతలు, ప్రతినిధులు గురువారం హైదరాబాద్ వచ్చి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కృష్ణా జిల్లా గౌరైల పెంపకందార్ల సహకార సంఘాల మాజీ చైర్మన్, బీసీఎఫ్ (ఏపీ) రాష్ట్ర అధ్యక్షుడు గురిపర్తి రామకృష్ణయాదవ్ ఆధ్వర్యంలో పలువురు బీసీ సంఘాల నాయకులు కేసీఆర్‌తో సమావేశమై పలు అంశాల మీద చర్చించారు. సీఎంను కలిసినవారిలో పద్మశాలీ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు దివి కోటేశ్వరరావు, వలనుకొండ మల్లేశ్వరరావు,

సామాజికవేత్త తోటకూర కోటేశ్వరరావు, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు, బీసీ సంఘం నేత రామనాథం అంజన్‌రావు తదితరులు ఉన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన 8 సంవత్సరాల్లోనే కేసీఆర్ సారథ్యంలో అద్భుతమైన అభివృద్ధి సాధించిందని వారు కొనియాడారు. "మా కండ్ల ముందే పాలమూరు పచ్చబడ్డది. వలసలకు కాలం చెల్లిపోయింది. ఇక్కడ 24 గంటల కరెంటు సాధ్యమైంది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు అందుతున్నది. ఇక సంక్షేమ పథకాల గురించి, హైదరాబాద్ అభివృద్ధి గురించి ఎంత చెప్పినా తక్కువే. మీ నాయకత్వంతోనే ఇవన్నీ సాధ్యమయ్యాయి. మీ మార్గదర్శనం ఆంధ్రప్రదేశ్‌కు మాత్రం ఎందుకు అందకూడదు?" అని వారు కేసీఆర్‌తో అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవహారం ముగిసిన అధ్యాయమని, విభజన వివాదాలకు కాలం చెల్లిపోయిందని అభిప్రాయపడిన వారు%ొా% "బీఆర్ఎస్ దేశవ్యాప్త పార్టీ. ఉత్తరప్రదేశ్, బిహార్, పంజాబ్, కర్ణాటక తదితర రాష్ట్రాల శ్రేయస్సును బీఆర్ఎస్ తన ఎజెండాగా పెట్టుకున్నప్పుడు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మాత్రం మీ ఎజెండాలో ఎందుకు ఉండకూడదు? మేమెందుకు వెనకబడి ఉండాలి. ప్రాక్, పశ్చిమ, ఉత్తర భారతాలకు బీఆర్ఎస్ విస్తరించాలనుకున్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఎందుకు విస్తరించకూడదు. మేమూ తెలుగు వాళ్లమే. తెలంగాణకు పక్కనే ఉన్నాం కదా! మా శ్రేయస్సు మీ శ్రేయస్సు కాదా? మా బాగు తెలంగాణ బాగు కాదా" అని వారు కేసీఆర్‌తో అన్నారు.

తెలంగాణ నమూనా మాకూ కావాలి

కేసీఆర్ ధైర్యంగల్ల తెలుగు బిడ్డ అని, ఇప్పుడున్న రాజకీయ వాతావరణంలో ఏపీకైనా, దేశానికైనా కేసీఆరే ఆశాకిరణమని ఏపీ ప్రతినిధులు స్పష్టంచేశారు. ఆయన మార్గదర్శనంలో తెలంగాణ ఎట్లా బాగుపడ్డదో, ఎన్నెన్ని సంక్షేమ పథకాలను ఆవిష్కరించిందో, ఎన్ని ప్రగతి సూచికల్లో ప్రథమ స్థానంలో నిలిచిందో తామంతా చూస్తూనే ఉన్నామని, అలాంటి నాయకత్వం ఆంధ్రప్రదేశ్‌కు కూడా అవసరమని వారు కుండబద్దలు కొట్టినట్టు చెప్పారు. తెలంగాణ ప్రగతి నమూనా ఆంధ్రప్రదేశ్‌లో ఆవిష్కృతం కావాల్సి ఉందని, అందుకు సమయమూ ఆసన్నమైందని వారు అన్నారు. రెండు కులాల మధ్య వైరంతో సాగే రాజకీయాలతో ఏపీ గబ్బుపట్టి పోయిందని, అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు మాత్రమే లక్ష్యంగా పనిచేసే కొత్త నాయకత్వం రావాల్సి ఉందని వారు అభిప్రాయపడ్డారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంతో కేసీఆర్ తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని అభివృద్ధి చేయగలిగారని, అదే తరహాలో ఆంధ్రాలో కూడా కొత్త నీరు రావాల్సిన తరుణం ఆసన్నమైందని సూచించారు.

"ఆంధ్రప్రదేశ్ అంటే కులాలు కాదుబీ పార్టీలు అంతకన్నా కాదు. మాకు కావాల్సిందీ కులాలు, పార్టీలు కాదు. ఆంధ్రప్రదేశ్ అంటే ప్రజలు. ఆ ప్రజలిప్పుడు తమ గతి ఇట్లా ఎందుకైందా? తమను బాగు చేసే వారెవరు అని ఎదురు చూస్తున్నారు. ఆ ప్రజల ప్రతినిధులుగా మేం మిమ్మల్ని కోరుతున్నాం.. ఆంధ్రప్రదేశ్‌లో కూడా బీఆర్ఎస్ కార్యకలాపాలను ప్రారంభించండి. ఢిల్లీలో పార్టీ ఆఫీసు పెట్టిన మీరు ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు రారు?" అని అడిగారు. కేసీఆర్ అనుమతిస్తే ఏపీలో బీఆర్ఎస్ విస్తరణకు జెండా, ఎజెండాతో బయలుదేరుతామని తెలిపారు. తాము బీఆర్ఎస్‌లో చేరడానికి అవకాశమివ్వాలని కోరారు. కేసీఆర్ దార్శనికతతో తెలంగాణను ప్రగతిపథంలో నడిపిస్తున్న తీరు, ఎస్టీ, ఎస్సీ, బీసీ వర్గాల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు, అవి సాధిస్తున్న ఘన విజయాలు, ఆంధ్రా ప్రజలనే కాకుండా యావత్ దేశ ప్రజలను ఆకర్షిస్తున్నాయని వారు ఈ సందర్భంగా గుర్తుచేశారు. తెలంగాణ మాదిరి ఆంధ్రప్రదేశ్‌ను కూడా ప్రగతి పథంలో నడిపించగల సత్తా కేసీఆర్‌కు ఉన్నదని భావిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రగతి దాయక పాలన, ఏపీకి చెందిన బడుగు, బలహీనవర్గాల్లో సరికొత్త ఆశను రేకెత్తిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో తమకూ అవకాశమిస్తే ఏపీలోని అన్ని జిల్లా లు, నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తామని అధినేతకు వివరించారు. వారి ప్రతిపాదన పట్ల బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో రాజులు, కాపులు, కొప్పుల వెలమలు, బీసీలు తదితర సామాజిక వర్గాలకు చెందిన ప్రతినిధులున్నారు. తమ అనుచరులు, గ్రామాల్లో ప్రజలు కేసీఆర్‌ను కలవడానికి ఉత్సాహంగా ఉన్నారని వారు వెల్లడించారు.

బీఆర్ఎస్‌పై గ్రామాల్లో చర్చ

బీఆర్ఎస్‌పై బయట కనబడుతున్నదానికన్నా గ్రామాల్లో, సామాజికవర్గాల్లో ఎక్కువ ఆసక్తి, అలజడి ఉన్నాయని ఏపీ ప్రతినిధులు వివరించారు. కేసీఆర్ ఎజెండా ఏపీలో అమలైతే తప్పేమిటని ప్రజలే అడుగుతున్నట్టు వారు పేర్కొన్నారు. ఇటీవలే అర్చక సంఘాల సమాఖ్య సమావేశం జరిగిందని, తెలంగాణలో బ్రాహ్మణ సంక్షేమం జరిగినట్టుగా మరే రాష్ట్రంలోనూ జరగలేదని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయని ఆ సామాజిక వర్గానికి చెందిన వారు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా కర్ణాటకకు చెందిన పలువురు రైతు ప్రతినిధులు గురువారం వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డిని కలిశారు. తమ రాష్ట్రంలో బీఆర్ఎస్ విస్తరణకు అవకాశం ఇవ్వాలని కోరారు.

మరోవైపు రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి గురువారం తెలంగాణ సరిహద్దులోని పలు మహారాష్ట్ర గ్రామాలను సందర్శించారు. బీఆర్ఎస్‌పై అక్కడి ప్రజల్లో నెలకొన్న ఆసక్తిని గమనించారు. దేశంలోని పలు ప్రాంతాల నుంచి బీఆర్ఎస్ అధిష్ఠానానికి ఫోన్ల ద్వారా సందేశాలు అందుతున్నాయి. అధినేత సూచనలు సలహాలతో,

ఆయా రాష్ట్రాల్లో బీఆర్ఎస్‌కు భారీ భూమికను సిద్ధం చేసేందుకు నాయకులు సిద్ధమవుతున్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి అనుచరులు, శ్రేయోభిలాషులతో సమాలోచనలు జరిపి, చేరికలకు పూర్వరంగాన్ని సిద్ధం చేసుకుంటున్నారు బీఆర్ఎస్ పార్టీ జెండాను, ఎజెండాను వారి వారి రాష్ట్రాలు, జిల్లాలు, నియోజకవర్గాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కార్యాచరణను రూపొందిస్తున్నారు.

# మీ సమస్యేంటి?



**హైదరాబాద్,** తెలంగాణ కాంగ్రెస్‌లో పంచాయితీని పరిష్కరించేందుకు అధిష్ఠానం దూతగా వచ్చిన దిగ్విజయ్‌సింగ్ తన పని మొదలుపెట్టారు. గురువారం గాంధీభవన్‌లో పార్టీ నేతల వాదనలు, అభిప్రాయాలను సావధానంగా విన్నారు. ఉదయం 10.30 గంటలకు గాంధీభవన్‌కు వచ్చిన ఆయన.. రాత్రి వరకూ నేతలకు సమయం ఇచ్చి, వారు చెప్పిందంతా ఓపిగ్గా ఆలకించారు. ఒక్కో నేతతో ముఖాముఖి మాట్లాడిన దిగ్విజయ్.. వారు చెప్పింది వినడానికే ప్రాధాన్యం ఇచ్చారు. టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, కార్యనిర్వాహక అధ్యక్షులు దిగ్విజయ్‌సింగ్‌కు తమ వాదనలు, అభిప్రాయాలను వినిపించారు. ఈ సందర్భంగా దిగ్విజయ్.. "అసలు మీ సమస్య ఏంటి? మీరు సూచించే పరిష్కారం ఏంటి? పార్టీలో సమన్వయానికి ఏం చేస్తే బాగుంటుంది?" వంటి ప్రశ్నలు సంధించారు. కొందరు నేతలనైతే 2023 ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు మీరు సూచించే వ్యూహం ఏమిటని ప్రశ్నించారు. అయితే సీఎల్పీ నేత భట్టివిక్రమార్కతో దిగ్విజయ్ గంటకుపైగా భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. అలాగే వీహెచ్, మహేశ్వర్‌రెడ్డి తదితర అసంతృప్త నేతలూ దిగ్విజయ్‌ను కలిసి తమ అభిప్రాయాలు చెప్పారు. అసంతృప్త సీనియర్లు ప్రధానంగా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్కం ఠాగూర్, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిల వ్యవహార శైలిని తప్పు పడుతూ నివేదికలు సమర్పించినట్లు తెలిసింది. పార్టీ కమిటీల కూర్పులో సీఎల్పీ నేత భట్టివిక్రమార్క భాగస్వామ్యం లేదని, ఈ విషయంలో సమన్వయం చేయాల్సిన ఠాగూర్ సైతం మౌనం వహిస్తున్నారని చెప్పినట్లు సమాచారం. సీనియర్ నేతలపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని, దీన్ని ప్రస్తావించడంతో ఈరవత్రి అనిల్‌తో కోవర్టులంటూ మాట్లాడించారని ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే రేవంత్ వర్గం నేతలూ తమ వాదనలు వినిపించారు. ఆరేళ్ల నుంచీ పార్టీ పట్ల అంకిత భావంతో పని చేస్తున్నా వలస నేతలంటూ మాట్లాడడం పట్ల తాను మనస్తాపం చెంది పీసీసీ పదవులకు రాజీనామా చేసినట్లుగా దిగ్విజయ్‌కు సీతక్క వివరించారు. తాము పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తే తప్పు పట్టాలి కానీ.. వలస వాదులని మాట్లాడడమేంటని ప్రశ్నించారు.

**నేతల మధ్య సమన్వయమే లేదు**

దిగ్విజయ్‌ను కలిసి అభిప్రాయం వినిపించిన ఎక్కువ శాతం మంది నాయకులు.. పార్టీ నేతల మధ్య సమన్వయం లేకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ కూడా బలంగానే ఉందని, నాయకుల మధ్య సమన్వయం లేకపోవడమే పెద్ద సమస్య అని అభిప్రాయపడ్డారు. ఎన్నికలకు మరికొద్ది నెలలు మాత్రమే సమయం ఉన్న నేపథ్యంలో త్వరితగతిన పార్టీని గాడిలో పెట్టాలని విజ్ఞప్తి చేసినట్లు సమాచారం.

**కోవర్టులన్నది అపోహ మాత్రమే**

కాంగ్రెస్ పార్టీలో కోవర్టులు ఎవరూ లేరని, అది అపోహ మాత్రమేనని జానారెడ్డి అన్నారు. దిగ్విజయ్ సింగ్‌తో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దిగ్విజయ్‌తో సమకాలీన రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై చర్చించామని సీఎల్పీ నేత భట్టివిక్రమార్క చెప్పారు. రాష్ట్రంపై, సీనియర్ నేతలపై దిగ్విజయ్‌కు సంపూర్ణ అవగాహన ఉందన్నారు. ఎవరు ఎలా పనిచేస్తారన్న విషయమూ ఆయనకు తెలుసని చెప్పారు. పార్టీలో పంచాయితీ సహజమని.. ఒరిజినల్, వలస అంటూ ఎవరూ సర్టిఫికెట్లు ఇవ్వాల్సిన అవసరం లేదని రేణుకా చౌదరి వ్యాఖ్యానించారు. కాంగ్రెసలోనే కాదని, అన్ని పార్టీల్లోనూ పంచాయితీలుంటాయని చెప్పారు. కమిటీల్లో పొరపాట్లు జరగడం సహజమని, వాటిని సరిదిద్దుకోవాలని బలరాం నాయక్ అన్నారు. అందరినీ సంప్రదించి కమిటీలు వేస్తే సమస్య వచ్చేదే కాదన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారిని కమిటీల్లో వేయొద్దని తాము అనలేదని చెప్పారు. హుజూరాబాద్, మునుగోడు ఉప ఎన్నికల్లో ఓటమిపై సమీక్ష నిర్వహించలేదని తెలిపారు. పార్టీలో భిన్నాభిప్రాయాలే కానీ భేదాభిప్రాయాలు లేవని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

**కళకళలాడిన గాంధీభవన్**

దిగ్విజయ్‌తో భేటీ అయి తమ అభిప్రాయాలు వెల్లడించేందుకు నేతలు, వారి అనుచరుల రాకపోకలతో చాలా కాలం తర్వాత గాంధీభవన్ కళకళలాడింది. ఇదిలా ఉంటే అభిప్రాయ సేకరణ పూర్తి చేసిన దిగ్విజయ్.. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడనున్నారు. అనంతరం ఢిల్లీకి వెళ్తారు. ఇరు వర్గాల అభిప్రాయాల ఆధారంగా అధిష్ఠానం నేతల పంచాయితీని పరిష్కరిస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## చెప్పు దెబ్బలకు నేను రెడీ:- బండి సంజయ్

ఢిల్లీలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభిస్తే ఎవరు పట్టించుకోలేదు అన్నారు. కెసిఆర్ కుటుంబం అహంకారం మాటలు ఎక్కువైందని ఆయన మండిపడ్డారు. మరోసారి అధికారంలోకి వస్తే దొరలు చెప్పులు మోయిస్తారని, ఆయన విమర్శించారు. సెస్ ను ఎత్తివేసి బోర్డ్ లో కలపాలని కుట్ర చేస్తున్నారని ఆయన అన్నారు. సెస్ ను నాశనం చేసిన వ్యక్తులను కేటీఆర్ పక్కన పెట్టుకొని మళ్ళీ గెలిపించి సెస్ చైర్మన్ పదవిని అదే దొంగకి అప్పగించాలని చూస్తున్నారని ఆరోపించారు. 33 కోట్ల కుంభకోణం చేసిన వ్యక్తికి మళ్లీ పగ్గాలు అప్పగించాలని కేటీఆర్ చూస్తున్నారన్నారు. ప్రజలు అవినీతి నాయకుల మోసాలను గ్రహించాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

## బీజేపీతో పొత్తుకే బాబు డ్రామాలు



**హైదరాబాద్,** ఏపీలో బీజేపీతో పొత్తు పెట్టుకునేందుకే చంద్రబాబు తెలంగాణకు వచ్చి డ్రామాలు ఆడుతున్నారని మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన పాలనలోనే తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని, అన్ని వర్గాలనూ ఆయన మోసం చేశారని ధ్వజమెత్తారు. టీఆర్ఎస్ బీఆర్ఎసగా ఆవిర్భవించిన తర్వాత టీడీపీ ఖమ్మంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడిన సంగతి తెలిసిందే. తెలుగు తమ్ముళ్లంతా తిరిగి పార్టీలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో చంద్రబాబుపై బీఆర్ఎస్ నేతలు మూకుమ్మడి మాటల దాడి చేశారు. మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, గంగుల కమలాకర్, పువ్వాడ అజయ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ కవిత తదితరులు వేర్వేరుచోట్ల మాట్లాడుతూ చంద్రబాబుపై విరుచుకుపడ్డారు. టీఆర్ఎసఎల్పీలో మంత్రులు పువ్వాడ అజయ్, శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్‌తో కలిసి గురువారం హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. అభివృద్ధి చేయకపోగా ఆంధ్రప్రదేశ్‌ను అప్పులపాలు చేసి అక్కడి ప్రజల ఛీత్కారానికి గురైన చంద్రబాబు తెలంగాణను అభివృద్ధి చేస్తారా? అని ప్రశ్నించారు. "ఏపీలో చెల్లని రూపాయి ఇక్కడ చెల్లుతుందా? ఖమ్మంలో బాబు షో చూస్తుంటే కూట్లో రాయి తీయనోడు ఏట్లో రాయి తీస్తాడట అన్నట్లు ఉంది. చచ్చిన బర్రె కుండెడు పాలిచ్చిందన్నట్లు ఆయన మాటలున్నాయి. ఆయన పాలన బాగా లేదని ఏపీ ప్రజలే చిత్తుచిత్తుగా ఓడించి వెళ్లగొడితే.. ఇక్కడికొచ్చి ఏమో చేస్తానని మాట్లాడటం విచిత్రంగా ఉంది" అని విమర్శించారు. పెంచిన విద్యుత్తు చార్జీలు తగ్గించాలంటూ ఉద్యమం చేస్తే బషీర్‌బాగ్‌లో రైతులను కాల్చి చంపిన ఘన చరిత్ర ఆయనదని, సాగునీటి ప్రాజెక్టులు కట్టకుండా తెలంగాణను ఎండబెట్టడమే కాకుండా.. రైతాంగాన్ని నిండా ముంచారని, ఎన్‌కౌంటర్ల పేరిట యువతను మట్టుబెట్టారని ధ్వజమెత్తారు. "చంద్రబాబుది భస్మాసుర హస్తం. ఆయనతో పెట్టుకుంటే మాటాషే. తెలంగాణపై ఆయనది సవతి తల్లి ప్రేమ" అని దుయ్యబట్టారు. తెలంగాణలో తిరుగుతున్న ఆంధ్రా ప్రాంత పార్టీల నాయకులంతా బీజేపీ వదిలిన బాణాలేనని మంత్రి గంగుల కమలాకర్ ఆరోపించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, షర్మిల బీజేపీ వదిలిన బాణాలేనని అన్నారు. దేశంలోనే అత్యంత సంపన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ సంపదను హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. మోదీతో ఒప్పందం చేసుకుని చంద్రబాబు తిరిగి తెలంగాణలో ప్రవేశించారన్నారు. తెలంగాణపై ప్రేమ ఉంటే పోలవరం ముంపులో ఉన్న ఏడు మండలాలను తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు. పార్టీని వీడిన తెలుగు తమ్ముళ్లంతా రావాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారని, తెలంగాణకు వ్యతిరేకమైన ఆయన పార్టీలోకి ఎవరూ వెళ్లరని చెప్పారు. ఆంధ్రా ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆహ్వానిస్తున్నారని, అక్కడ బీఆర్ఎస్ పోటీలో ఉంటుందని చెప్పారు. చంద్రబాబు వల్లే ఖమ్మం జిల్లాకు అన్యాయం జరిగిందని, పోలవరం కోసం తెలంగాణకు చెందిన ఏడు మండలాలను గుంజుకున్నారని మంత్రి పువ్వాడ అజయ్ ఆరోపించారు. 440 మెగావాట్ల సీలేరు జల విద్యుత్ కేంద్రాన్ని ఏపీకి తీసుకు వెళ్లారని, ఖమ్మంలో ఒక్క సాగునీటి ప్రాజెక్ట్‌నైనా కట్టినట్లు చంద్రబాబు నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానని అన్నారు. ఖమ్మం కరకట్టను చంద్రబాబు పూర్తి చేసి ఉంటే మొన్న భద్రాచలంలో వరదలు వచ్చేవి కావన్నారు. చంద్రబాబు సభకు ఏపీ నుంచి జనాలను తరలించారని విమర్శించారు. నిరుద్యోగుల పొట్ట కొట్టింది.. ప్రభుత్వ ఉద్యోగులను రాచి రంపాన పెట్టింది చంద్రబాబేనని మంత్రి వి.శ్రీనివాసగౌడ్ విమర్శించారు. తెలంగాణ పదాన్ని గతంలో నిషేధించారని, ఆయన మాటలకు ఇక్కడి ప్రజలు మోసపోరని అన్నారు. కేసీఆర్‌ను ఎదుర్కొనేందుకు బీజేపీ రకరకాల ప్రయోగాలు చేస్తోందని, ఆ పార్టీ పంపుతున్న నేతల జాబితాలో బాబు కూడా చేరిపోయారని అన్నారు.

## జీరో కొవిడ్ పోయె.. కోట్ల కేసులొచ్చె..

**- జీరో కొవిడ్ పోయె.. కోట్ల కేసులొచ్చె..**

**- చైనాలో కరోనా విశ్వరూపానికి కారణం అదే**

లండన్, డిసెంబరు 22: కరోనా.. ప్రపంచం మొత్తాన్నీ రెండేళ్లపాటు వణికించిన ఆ మహమ్మారి కథ ఒమైక్రాన్‌తో ముగిసిపోయిందనుకున్నాం! కంటికి కనిపించని వైరస్ దెబ్బకు కుదేలైన ప్రపంచదేశాల ఆర్థిక వ్యవస్థలన్నీ ఇప్పుడిప్పుడే ఒక గాడిన పడుతున్నాయి. ఇలాంటి తరుణంలో.. కరోనా పుట్టినిల్లు, 'జీరో కొవిడ్ పాలసీ'తో ఆ మహమ్మారిని రెండేళ్లపాటు అణచిపెట్టి ఉంచిన చైనాలో మాత్రం ఆ వైరస్ అల్లకల్లోలం సృష్టిస్తోంది! 2021లో వచ్చిన డెల్టా వేవ్‌లో ప్రపంచాన్ని అట్టుడికించినప్పటి వాతావరణం ఇప్పుడు చైనాలో నెలకొందంటే అతిశయోక్తి కాదు! కొవిడ్ విషయంలో చైనా రెండేళ్లుగా అనుసరిస్తున్న వైఖరే ఈ ప్రస్తుత పరిస్థితికి కారణం అని వైరాలజిస్టులు అభిప్రాయపడుతున్నారు. ఆ దేశం అనుసరిస్తూ వచ్చిన జీరో కొవిడ్ పాలసీనే ఇప్పటి ఈ స్వైరవిహారానికి కారణం అని వివరిస్తున్నారు. జీరో కొవిడ్ విధానం అంటే.. పౌర జీవనంపై అత్యంత కఠినమైన ఆంక్ష లు, లాక్‌డౌన్ల వంటివాటిని విధించి వైరస్ వ్యాపించకుండా నిరోధించే వ్యూహం. చైనా తప్ప ప్రపంచంలో మరే దేశమూ ఈ పద్ధతిని పాటించలేదు. వైరస్ వ్యాప్తి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తీసుకున్నాయి. అయినా వైరస్ వేగంగా విస్తరించి జనాభాలో మెజారిటీ ప్రజలకు సోకడంతో హెర్డ్ ఇమ్యూనిటీని సాధించడం, పెద్ద ఎత్తున వ్యాక్సిన్లు వేయడం ద్వారా కరోనా ముప్పును ఎదుర్కొన్నాయి. ఈ రెండు విధానాల వల్ల జనాభాలో అత్యధికులకు దాన్నుంచి రక్షణ లభించింది. దాదాపు 150 కోట్ల జనాభా ఉన్న చైనాలో జీరో కొవిడ్ విధానం అనుసరించడం వల్ల దాని బారినపడ్డ వారి సంఖ్య చాలా తక్కువగానే ఉంది. ఇప్పుడు కూడా చైనా ఆ పద్ధతినే అమలు చేయబోయిందిగానీ.. ప్రజల నుంచి వచ్చిన వ్యతిరేకతతో ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. ఫలితంగా వైరస్ విస్తృత వ్యాప్తి మొదలైంది. గతంలో కరోనా బారిన పడనివారందరూ ఇప్పుడు వైరస్ బాధితులుగా మారుతున్నారు. మరోవైపు.. డెల్టా లాంటి ప్రమాదకరమైన వేరియంట్లు పుట్టుకొస్తాయన్న భయం ప్రపంచ దేశాలను వణికిస్తోంది. దీంతో అన్ని దేశాలూ ముందుజాగ్రత్తచర్యలు తీసుకోవడం, వైరస్ మ్యుటేషన్లు ఏవైనావస్తే వాటిని సమర్థంగా ఎదుర్కోవడంపై దృష్టి సారిస్తున్నాయి.

ఈ నెలలో ప్రపంచవ్యాప్తంగా 1.1 కోట్ల కేసులు

చైనాలో కొవిడ్ కల్లోలం నేపథ్యంలో ప్రపంచంలోని ఇతర దేశాల్లోనూ కేసుల సంఖ్య పెరుగుతున్నాయి. ఈ నెలలో ప్రపంచవ్యాప్తంగా 1.1 కోట్ల కేసులు నమోదవడం గమనార్హం. అంతేకాదు.. టీకా బూస్టర్ షాట్లు గణనీయంగా వేసిన దేశాల్లో సైతం కొవిడ్ మరణాలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది.

## ఎమ్మెల్యేల కొనుగోలు కేసు.. ఈడీ చక్రబంధం

**హైదరాబాద్,** ఎమ్మెల్యేల కొనుగోలు కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. ఈ కేసులో వందల కోట్ల రూపాయలకు సంబంధించిన చర్చలు జరగడంతో మనీలాండరింగ్ కోణంలో ఈడీ విచారణ చేపట్టడం సంచలనంగా మారింది. ఫాంహౌసలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డితోపాటు మరో ముగ్గురు ఎమ్మెల్యేలతో పార్టీ మార్పునకు సంబంధించి బేరసారాలు జరిపిన రామచంద్రభారతి, నందకుమార్, సింహయాజిపై మొయినాబాద్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్(ఈసీఐఆర్) నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. రోహిత్‌రెడ్డిని రెండు రోజుల్లో 14 గంటలపాటు విచారించి పలు అంశాలపై వివరాలు సేకరించారు. తాజాగా నందకుమార్‌పై ఈడీ అధికారులు దృష్టి సారించారు. చంచల్‌గూడ జైల్లో ఉన్న నందును విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేసేందుకు సిద్ధమయ్యారు. అందుకు అనుమతి కోరుతూ ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ సుమిత్ గోయల్ నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై కోర్టు శుక్రవారం విచారణ జరపనుంది. మనీలాండరింగ్ చట్టం కింద స్టేట్‌మెంట్ రికార్డు చేయనున్నారు. కాగా, ఈడీ విచారణలో రోజుకో కొత్త పేరు వెలుగులోకి వస్తోంది. తాజాగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సోదరుడు రితీషరెడ్డి పేరు తెరపైకి వచ్చింది. మాణిక్‌చంద్ గుట్కా వ్యాపారంలో రితీష్ లావాదేవీలు జరిపినట్లు ఈడీ గుర్తించింది. హైదరాబాద్‌లో పలు హొటల్ వ్యాపారాల్లోనూ అతనికి భాగస్వామ్యం ఉన్నట్లు గుర్తించిందని సమాచారం. గతంలో ఓ గాయకుడిపై పబ్‌లో దాడి జరిగినప్పుడూ రితీష్ పేరు వినిపించింది.

**విచారణకు హాజరైన అభిషేక్..**

మాణిక్‌చంద్ గుట్కా సంస్థ డైరెక్టర్ అభిషేక్ ఈడీ అధికారుల ఎదుట గురువారం విచారణకు హాజరయ్యారు. ఉదయం 11.30 గంటల ప్రాంతంలో ఈడీ అధికారుల ఎదుట హాజరైన అభిషేక్.. తన బ్యాంకు ఖాతాలు, వ్యాపారాలు, స్థిర, చరాస్తులకు సంబంధించిన వివరాలను వెంట తీసుకెళ్లారు. నంద కుమార్‌తో జరిపిన లావాదేవీలతోపాటు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, అతని తరఫున ఇంకెవరితో ఆర్థిక లావాదేవీలు జరిపారనే అంశాలకు సంబంధించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసుతో తనకు సంబంధం లేదని, మాణిక్‌చంద్ గుట్కా వ్యాపారానికి సంబంధించే విచారణకు పిలిచారని అభిషేక్ తెలిపారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సోదరుడు రితీషరెడ్డితో తనకు వ్యాపార లావాదేవీలు ఉన్నాయని అభిషేక్ వెల్లడించారు.

**ఆ ముగ్గురు ఎమ్మెల్యేలపై నజర్!**

మొయినాబాద్ ఫాంహౌసలో రోహిత్‌రెడ్డితోపాటు ఉన్న ముగ్గురు ఎమ్మెల్యేలపైనా ఈడీ దృష్టి సారించనున్నట్లు తెలిసింది. మనీలాండరింగ్ కోణంలో విచారణ జరుపుతున్న ఈడీ ఇప్పటికే రోహిత్‌రెడ్డిని విచారించింది. జైల్లో ఉన్న నందును విచారించి, స్టేట్‌మెంట్ రికార్డు చేసేందుకు సిద్ధమైంది. రామచంద్రభారతి, సింహయాజికి నోటీసులిచ్చేందుకూ సిద్ధమైంది. ఇలా ఈ కేసుతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేస్తున్న ఈడీ అధికారులు.. ఫాంహౌసలో ఉన్న ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, హర్షవర్ధన్‌రెడ్డి, రేగా కాంతారావుపైనా దృష్టి సారించినట్లు తెలిసింది. వీరికీ నోటీసులిచ్చి, ఆ రోజు ఏం జరిగిందనే విషయంపై స్టేట్‌మెంట్ రికార్డు చేయనున్నట్లు తెలిసింది.

## మాజీ సర్పంచ్ గుజ్జరి పెద్దయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి



**ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 11**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధిలో అమనగల్లు మాజీ సర్పంచ్ గుజ్జరి పెద్దయ్య శనివారం రోజు అనారోగ్యంతో మృతి చెందరు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి మరియు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి వారి భౌతిక కాయాన్ని పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరార్శించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ అనిత విజయ్, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు,మాజీ జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ వస్పుల జంగయ్య, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి. మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్,రైతు విభాగం మండల అధ్యక్షులు రూపం వెంకట్ రెడ్డి,సురేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు విటాయిపల్లి రమేష్, డి ఆర్ ఎస్ పార్టీ మీడియా నాయకులు వడ్డెమోని శివకుమార్, మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ పూసల భాస్కర్, బి.ఆర్.ఎస్ యూత్ వింగ్ నాయకులు కొమ్ము ప్రసాద్, జి ఎస్ ఆర్ యువ సైనికుడు సుమన్ నాయక్,బాలకృష్ణ, విజయ్ రాథోడ్, కేఎన్ఆర్ యువసేన నాయకులు మెకానిక్ బాబా. తదితరులు పాల్గొన్నారు

# సగర క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఈటెల రాజేందర్

**యాదాద్రి వార్త మిర్రర్:**

తెలంగాణ సగర యువజన సంఘం ఆధ్వర్యంలో సగర క్రికెట్ టోర్నమెంట్స్ ని ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ క్రీడా ప్రోత్సాహాలను నిర్వహించడం వలన క్రీడాకారుల నైపుణ్యం పెంపొందించడంతోపాటు సగర జాతి ఐక్యతను సంఘటితం చేయడం మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతోపాటు యువనాయకత్వాన్ని బలోపేతం చేయడానికి దోహదపడుతుందని తెలియజేస్తూ తెలిపారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ ప్రధాన కార్యదర్శి గౌరెక్కయ సత్యం రాష్ట్ర యువజన అధ్యక్షులు పెద్ద ముద్దుల సతీష్ మార్కెట్ సురేష్ రాష్ట్ర కోశాధికారి సందుపట్ల రామ్ సాగర్ మహిళా ప్రధాన కార్యదర్శి స్రవంతి ఉదయ్ కుమార్ దేవరకద్ర బాలన్న తదితరులు పాల్గొన్నారు




## సగరులకు క్షమాపణలు చెబుతున్న, సినీ డైరెక్టర్ త్రినాధ రావు



**యాదాద్రి వార్త మిర్రర్**

ధమాకా మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా "ఉప్పరి సోది"పదం వాడి ఆ వర్గం వారి ఆగ్రహానికి గురైన డైరెక్టర్ త్రినాధ రావు సగర ఉప్పరి కులానికి క్షమాపణలు చెప్పారు తాను కూడా బీసీ నేనని ఉప్పర సోదరులు కూడా బీసీలో భాగమేనని ఇలాంటి దురుద్దేశంతో ఆ పదాలు వాడలేదని ఇలాంటి పదాలు ఇంకెప్పుడు వాడనని తనపై ఉన్న కోపాన్ని మా సినిమాపై చూపించొద్దని వేడుకున్నారు బీసీలు అంటే నాకు ఎంతో గౌరవం అని ఈ వేదిక మీద నుంచి సగర ఉప్పరి కులానికి క్షమాపణలు చెబుతున్నానని తెలిపారు

## ఎమ్మెల్సీ పట్నం మహేందం రెడ్డిని కలిసిన సత్తు వెంకట రమణారెడ్డి



**ఇబ్రహీంపట్నం, వార్త మిర్రర్ డిసెంబర్ 23:**

రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ గా నూతనంగా నియమితులైన సత్తు వెంకటరమణారెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం టిఆర్ఎస్ నాయకులతో కలిసి గురువారం మాజీ మంత్రి , ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి తన నియామకానికి సహకరించినందుకు కృత్ఞతలు తెలియజేసారు. ఈ సందర్బంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయ నూతన పాలకవర్గం ప్రజలకు సేవలను విస్తృతపరిచి ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా కృషిచేయాలని సూచించారు. ఇబ్రహీంపట్నం ఎంపిపి కృపేష్ , మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బుగ్గరాములు , యూత్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు జెర్కోని రాజు , రాజేష్ గౌడ్ , గడల రాజు , రామకృష్ణ , శ్రవణ్ , జైపాల్ , శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గుండాల సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన బీర్ల అయిలయ్య



**యాదాద్రి వార్త మిర్రర్:**

గుండాల మండల కేంద్రంలో శ్రీ షిర్డీ సాయి బాబా వారి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య. ఈ వార్షికోత్సవం లో భాగంగా హెూమం,పూర్ణహుతి పలు పూజ కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు బీర్ల అయిలయ్య గారికి శాలువాకప్పి స్వామి వారి ఆశీస్సులు అందజేశారు..పెద్ద ఎత్తున్న పాల్గొన్న మహిళలకు భక్తులకు అన్నదానం చేశారు..గుండాల మండల ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు బీర్ల అయిలయ్య..



## గణితంలో అద్భుతాలు సాధించవచ్చు ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ కప్పరి స్రవంతి చందు



**ఇబ్రహీంపట్నం, వార్త మిర్రర్ డిసెంబర్ 23**

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి "గణిత మేధావి రామానుజన్" జన్మదిన సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ కప్పరి స్రవంతి చందు హాజరై మాట్లాడుతూ, సహజంగానే విద్యార్థుల్లో గణితం పట్ల భయం నెలకొని ఉంటుంది. ఆ భయాన్ని పోగొట్టే విధంగా సులభరీతిలో గణితంలోని ఫార్ములాలను బోధిస్తే భయం పోగొట్టవచ్చని అన్నారు. విద్యార్థులు గణితం పట్ల ఆసక్తిని పెంపొందించుకుంటే అద్భుతాలు సాధించవచ్చని, గణిత మేధావి రామానుజన్ జన్మదినాన్ని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవడం గణిత ఉపాధ్యాయులకు గర్వకారణం అని తెలియజేసారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ పొగాకు సురేష్, స్కూల్ టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వివిధ కాలనీల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన.. దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్...**

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీ ల నందు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దాదాపు 1 కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు బి.ఎస్.ఎన్.ఎల్ క్వార్టర్స్ ఫేస్-4 నందు సుమారు 31 లక్షల రూపాయలతో సి.సి.రోడ్డుకు శంకుస్థాపన. శ్రీనివాసపురం రోడ్డు నెంబర్ 6 నందు సుమారు 28.90 లక్షల వ్యయంతో సి.సి.రోడ్డు శంకుస్థాపన మల్లికార్జున నగర్ కాలనీ నందు 20.20 లక్షల వ్యయంతో వాటర్ స్టాగ్నేషన్ శంకుస్థాపన..శక్తి నగర్ నందు సుమారు 16 లక్షల వ్యయంతో సి.సి.రోడ్డు శంకుస్థాపన ఓంకార్ నగర్ కాలనీ నందు 24.10 లక్షల వ్యయంతో సి.సి.రోడ్డు శంకుస్థాపన. ఎఫ్.సీ.ఐ.కాలనీ ఫేజ్ 1 పార్క్ నందు వాకింగ్ ట్రాక్ శంకుస్థాపన ఎఫ్.సీ.ఐ.కాలనీ కమ్యూనిటి నందు సీ.సి.కెమెరాలు ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వెంకటేశ్వర రెడ్డి,మాజీ కార్పొరేటర్ జిట్ట రాజశేఖర్ రెడ్డి డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా సీనియర్ వనస్థలిపురం డివిజన్ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అబ్బనగోని అజయ్ యాదవ్ నాయకులు లగ్గోని శ్రీధర్ గౌడ్ వేములయ్యా గౌడ్ వార్డ్ మెంబర్స్ పద్మ వెన్నెల రామేశ్వరమ్మ పద్మ శంకర్ నాయని సునీత రామ్ రెడ్డి సరితా రెడ్డి సంజయ్ మధు గౌడ్ ఖైసర్ చాపల శ్రీనివాస్ ఆనంద్ రాజ్ నవీద్ పద్మ,పి.వీ.నర్సింహా రావు మిట్ట రామ్మోహన్ సంతోష్ మరియు కాలనీవాసులు సీనియర్ నాయకులు డివిజన్ కమిటీ సభ్యులు ఉద్యమకారులు కార్యకర్తలు మహిళలు పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన సూదగాని హరిశంకర్ గౌడ్



**యాదాద్రి వార్త మిర్రర్:**

భువనగిరి పట్టణ కేంద్రంలో ఎం ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఉదయగిరి వెంకటేష్ శారద కుమార్తె పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ ఈ కార్యక్రమానికి తుర్కపల్లి మండల బిజెపి మహిళ మోర్చా అధ్యక్షురాలు గోనె స్వరూప కొండాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మరియు తదితరులు పాల్గొన్నారు..

## పద్మశాలి సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్...**




పద్మశాలి ఎల్ బి నగర్ సర్కిల్ సంఘం ఆధ్వర్యంలో రూపొందించ బడిన 2023 నూతన సంవత్సరం క్యాలెండర్ ను శాసన మండలి సభ్యులు ఎల్.రమణ ఈ రోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాల ఆధ్వర్యంలో నూతన సంవత్సరపు క్యాలెండర్ లను తయారు చేయించి కులబాంధవులకు అందించడం ఒక మంచి సంప్రదాయం అని అందువలన సంఘాలంటే గౌరవం ఏర్పడడం మాత్రమే గాకుండా సంఘాలకు సభ్యులకు మధ్య ఒక వారధి లాంటివి అని ఆయన తెలిపారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు పున్న గణేష్ మాట్లాడుతూ గత దశాబ్ద కాలం నుండి ప్రతి సంవత్సరం క్యాలెండర్ ను తయారు చేయించి అందరికీ అందజేస్తున్నా మని కులస్థులకు సంబంధించిన వ్యాపార సంస్థల ప్రకటనల సమాచారం కూడా అందజేస్తున్నా మని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో పద్మశాలి దసరా మేళా ఛైర్మన్ బూరుగు తులసీ దాస్ గౌరవ అధ్యక్షులు వేముల రాము నేత గౌరవ సలహాదారు రాపోలు సుధాకర్ అఖిల భారత పద్మశాలి యువజన మాజీ అధ్యక్షులు మచ్చ సుధాకర్ గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి యువజన అధ్యక్షులు గుర్రం శ్రావణ్ ఉపాధ్యక్షులు కౌకుంట్ల రవితేజ జెల్ల సూర్య కాంతం చింతా శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి గడ్డం లక్ష్మీ నారాయణ మిరియాల సుదర్శన్ జెల్ల జగన్నాథం చెరిపల్లి ప్రభాకర్ కొత్త జగన్ కుంట్ల ఆంజనేయులు సంగేపు రమేష్ కస్తూరి శ్రీనివాస్ సీత రామకృష్ణ మహిళా అధ్యక్షురాలు రావిరాల సంధ్యా రాణీ ప్రధాన కార్యదర్శి చిక్క భారతమ్మ,రాపోలు గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లే జీవకోటి ప్రాణాధారం

## ప్రతి ఒక్క స్వామి మొక్కలు నాటాలి కాలుష్యాన్ని నివారించాలి

**రాసమల్ల గణేష్ గురు స్వామి**



యాదాద్రి వార్త మిర్రర్

అయ్యప్ప మాల ధారణ వేసిన ప్రతి ఒక్క అయ్యప్ప స్వామి 41 రోజు దీక్షలో 41 మొక్కలు నాటాలని మొక్కల పెంపకంలో అయ్యప్ప స్వాములు భాగస్వామ్యులు కావాలని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కృషి చేయాలని పిలుపునిచ్చారు మొక్కల పెంపకంలో అనేక ప్రయోజనాలు ఉన్నాయని మనిషి జీవించడానికి ముఖ్యమైన గాలిని చెట్లు అందిస్తాయని మొక్కల పెంపకాన్ని బాధ్యతగా తీసుకోవాలని సూచించారు మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి కాలుష్యాన్ని నివారించాలని కోరారు ఇంటింటా చెట్లు నాటి సమాజాన్ని హరితవనంగా మార్చాలన్నారు రాసిమల్ల గణేష్ గురు స్వామి

## టిడిపి భారీ బహిరంగ సభను విజయవంతం చేసినందుకు నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు

**ఇబ్రహీంపట్నం టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు జక్కా రామ్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం, వార్త మిర్రర్ డిసెంబర్ 23**

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఖమ్మంలో జరిగిన భారీ బహిరంగ సభను నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున పాల్గొని విజయమంతం చేసినందుకు ఇబ్రహీంపట్నం టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు జక్క రామ్ రెడ్డి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గాలకు నాయకులకు

తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో టిడిపి పార్టీని ముందుకు తీసుకెళ్తారని ఆశిస్తున్నామని ఆయన అన్నారు. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త ఒక సైనికుడిలా పని చేసి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జక్క రాంరెడ్డి పిలుపునిచ్చారు.

# "దేవరకొండ మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా"



**-ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధి ప్రాధాన్యత**
**-అభివృద్ధిలో తెలంగాణ దేశానికి రోల్ మోడల్**
**-దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**

**దేవరకొండ డిసెంబర్ 23 వార్త మిర్రర్ :**

దేవరకొండ మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలో 11వ వార్డులో రూ.3లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధి ప్రాధాన్యత ఇస్తుంది అని ఆయన అన్నారు.పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి అని ఆయన తెలిపారు.అభివృద్ధి లో తెలంగాణ దేశానికి రోల్ మోడల్ అని ఆయన అన్నారు.పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు.సీఎం కేసీఆర్ రెండువేలఆసరా పెన్షన్లు,లక్ష నూటాపదహార్లు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.కేసీఆర్ కిట్ వంటి పథకాలు అమలు అమలు చేయడం జరిగింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహా,రైతు బంధు అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య,కమిషనర్ వెంకటయ్య,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,తౌఫిక్ ఖాద్రి,ముడవత్ జయప్రకాష్ నారాయణ,బొడ్డుపల్లి కృష్ణ,ఏఈ రాజు,తదితరులు పాల్గొన్నారు.



# ఏబీవిపి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం

**దేవరకొండ డిసెంబర్ 23 వార్త మిర్రర్ :**

దేవరకొండ ఏబీవిపి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ను ఉద్దేశించి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యలమల గోపీచంద్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 2200 కోట్ల స్కాలర్షిప్ %ഗ% ఫీజు రియింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలనీ, అధికంగా పెంచిన బస్సు చార్జీలపై విద్యార్థులకు చాలా ఇబ్బందికరంగా ఉంటుంది దీని వెంటనే తగ్గియాలని మరియు రాష్ట్రంలో నడుస్తున్న కుటుంబ పాలనపై సీబిఐతో ఎంక్వైరీ చేయించాలని కోరుతూ ప్రభుత్వ యూనివర్సిటీ లలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలనీ స్కాలర్షిప్ లను ప్రతి నెల 3500/- చొప్పునవిద్యార్థి అకౌంట్ లలో జమ చేయాలి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే లక్ష ఉద్యోగాలకు నోటిఫికేషన్ రిలీజ్ చేయాలనీ, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ల్లో మౌలిక వసతులను కల్పించాలని, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే అమలు చేయాలి నిరుద్యోగ భృతి(3116) అమలు చేయాలని, రాష్ట్రంలో లక్ష ఉద్యోగాలు నోటిఫికేషన్ వెంటనే విడిదల చేయలని ఖాళీగా ఉన్న జే.ల్, డి.ల్ పోస్టులను వెంటనే బర్తి చేయాలి. 300 గురుకులాలకు నూతన భవనాలు నిర్మించి మౌలిక వసతులు కల్పించాలి రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేసారు.. విద్యార్థులతో ఆచితూచి పనులు చేస్తే పైనున్న రాష్ట్ర ప్రభుత్వం మెడలు



వంచి కిందికి దింపే రోజులు వస్తాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో నగర జాన్ సెక్రెటరీ రాకేష్ నగర సోషల్ మీడియా ఇన్చార్జ్ శ్రీకాంత్ ఉప కార్యదర్శి మధు , మోతిలాల్ శివ రాము గోపి సాయి లక్ష్మణ్ హరీష్ కార్యకర్తలు పాల్గొన్నారు..

# గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**కొండమల్లే పల్లి డిసెంబర్ 23 వార్త మిర్రర్ :**

కొండమల్లెపల్లి మండలం గన్యానాయక్ తండాలో రూ.16లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన తెలిపారు.గ్రామాలను అని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు.తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని ఆయన గుర్తు చేశారు.గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్ గారిది అని ఆయన అన్నారు.తమ తండాలను,తమ గూడలను తామే అభివృద్ధి చేసుకునే అవకాశం కల్పించింది తెలంగాణ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్,రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగా రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు అబ్బానబోయిన శ్రీను,స్థానిక సర్పంచ్ రమావత్ రాములు,మాజీ సర్పంచులు రమావత్ లాలు నాయక్,రమావత్ శ్రీను,రావుల వెంకటయ్య,రమావత్ తూలిసిరామ్,రమావత్ బీమ్ సింగ్,బోడ్డుపల్లి కృష్ణ,భద్రు నాయల్,ముడవత్ పాండు,వెంకటేష్,విరస్వామి,జాగ్య,ఎంపీడీఓ బాలురాజ్ రెడ్డి,అధికారులు



తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జాతీయ

# అవార్డు,ఎన్.వి. టి ని ఘనంగా సత్కరించిన విద్యార్థి సంఘాలు

**దేవరకొండ డిసెంబర్ 23 వార్త మిర్రర్ ::::**

దేవరకొండ నియోజకవర్గం పరిధిలో పలువురు క్రీడాకారులను, ప్రతిభ కలిగిన విద్యార్థుల ఉన్నత చదువులకు, చేతి వృత్తి కళాకారులకు తమ వంతు ఆర్థికంగా అండగా నిలిచి ప్రోత్సహించినందుకు బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కి ఉత్తమ సేవా జాతీయ అవార్డు ప్రకటించిన సందర్భంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.వి. టి కి జాతీయ బహుజన సాహిత్య అకాడమీ అవార్డు అందజేయడం చాలా సంతోషకరమైన విషయం అని కొనియాడారు.దేవరకొండ లో కరోనా లాక్ డౌన్ విపత్కర పరిస్థితిలో అనేక మంది కి నిత్యావసర వస్తువులు బియ్యం, కురాగాయలు,కరోనా వలన ఎలాంటి జాగ్రతలు తీసుకోవాలి అనేక కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొర్ర రామ్ సింగ్ నాయక్ యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వంగూరి వెంకటేశ్వర్లు వైయస్సార్ టిపి దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు మహమ్మద్ సిరాజ్ ఆర్టిఐ సమాచార వ్యవస్థాపక అధ్యక్షులు కాట్రావత్ రాజు నాయక్ ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్ టీవీవీ డివిజన్ అధ్యక్షులు సిగ శ్రీనివాస్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ కార్యదర్శి డాన్స్ మాస్టర్ జగన్ విద్యార్థులు పాల్గొన్నారు...




## కాలనీల అభివృద్ధికి కృషి..సుజాత నాయక్



**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్...**

హస్తినాపురంలో గల కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ కాద్రి కాలనీకి చెందిన నాయకులు కలవడం జరిగింది వారికి కావలసిన మౌలిక వసతులు ముఖ్యంగా ఇంటింటికి నల్ల సదుపాయం ఇచ్చినందుకు ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి కి కార్పొరేటర్ భానుత్ సుజాత నాయక్ కృతజ్ఞతలు తెలుపడం జరిగింది అదేవిధంగా డ్రైనేజ్ లైన్ కావాల్సిందిగా కోరడం జరిగింది దీనికి స్పందించిన కార్పొరేటర్ సుజాత నాయక్ త్వరలోనే ఎమ్మెల్యే సహకారంతో నిధులు మంజూరయ్యేలా చూస్తానని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జానకిరామ్ నాయక్ సయ్యద్ అబ్బాస్ జమీర్ తదితరులు పాల్గొన్నారు..

## ఫుట్ పాత్ పై నిద్ర వస్తున్న పేదలకు దుప్పట్ల పంపిణీ

**కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్22:**



బజరంగ్ దళ్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు సుమంత్ ముప్ప 27వ జన్మదినం సందర్భంగా బుధవారం రాత్రి నగరంలోని ఫుట్పాత్ పై నిద్రిస్తున్న పేదలకు దుప్పట్లు,బిరియాని పొట్లాలు పంపిణీ చేశారు.సుమంత్ అధ్వర్యంలో నీలోఫర్ హాస్పిటల్ పరిసర ప్రాంతాలలో 300 మందికి దుప్పట్లు,బిర్యానీ పొట్లాలు అందజేశారు.అంతకు ముందు ఆయన మిత్రుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారి కేక్కు కట్ చేశారు.ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ జీవితంలోని ప్రత్యేక రోజుల్లో సమాజంలోని పేద ప్రజలకు సేవ చేస్తే ఆ అనుభూతి వేరు అన్నారు.ముఖ్యంగా యువత సమాజ సేవకు అంకితం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్, యశ్వంత్,శివ సాయి,ప్రవీణ్,అభి తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో ఉచిత పశు వైద్య శిబిరం



**ఇబ్రహీంపట్నం, వార్త మిర్రర్ డిసెంబర్ 23**

ప్రాంతీయ పశువైద్యశాల, ఇబ్రహీంపట్నంలో ఉచిత పశువైద్య శిబిరము గురువారం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరము నందు (36) పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయడం జరిగింది (15) పశువులకు సాధారణ చికిత్సలు, (13) పశువులకు చూడ నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగింది. (33) దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది డా.పి వసంతకుమారి, సహాయ సంచాలకులు, డా.పి. సురేందర్ (కొంగర), సౌమ్య వి.ఏ, గోపాలమిత్ర జగన్, రిటైర్డ్ వి. ఎల్. బి. రాములు, సర్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరానికి ఉచితంగా మందులు అందజేసిన వివిధ కంపెనీల ప్రతినిధులకు పశువైద్య సబ్బంది కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు



**తుర్కయంజాల్,వార్త మిర్రర్:**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ ఆర్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయం లో విగ్రహా ప్రతిష్టాపన మూడు రోజులుగా ఉత్సాహాలు కొనసాగుతున్నాయి.గురువారం అమ్మవారికి భక్తులు కుటుంబ సమేతంగా మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకుని పోచమ్మ ఆలయం వరకు బోనాలతో ఆలయానికి చేరుకుని, తమతో తెచ్చిన గు ధానాన్ని అమ్మవారికి నైవేద్యం గా సమర్పించి మొక్కులుచెల్లించుకున్నారు.కార్యక్రమంలో కౌన్సిలర్ మర్రి మాధవి మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మారెడ్డి, నియోజవర్గ టిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ ఉపాధ్యక్షులు కందాడ సురేందర్ రెడ్డి, నాయకులు నాగం నరసింహారెడ్డి, ఆదిమూలం వెంకటాచారి, పందాల కుమార్ గౌడ్, వట్నాల ధనంజయ గౌడ్, గొదాసు భద్రయ్య, పొట్ల జంగయ్య గౌడ్, కొండూరు వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, రమేష్, సంఘు నరసింహా, యాదగిరి గౌడ్, శ్యామల సురేష్, రాజు చారి,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకు ఆదర్శం





-గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్

ఎక్సైజ్ ఎస్ఐ జనార్ధన్

నాగర్ కర్నూల్ జిల్లాతెలకపల్లి వార్త మిర్రర్ 22/12

తెలకపల్లి భవిష్యత్ తరాలకు ఆదర్శం గణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస రామానుజన్ అని ఎక్సైజ్ ఎస్ ఐ లు జనార్ధన్, బాలవర్ధన్ రెడ్డి లో అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల సిద్ధార్థ మోడల్ స్కూల్ లో శ్రీ శ్రీనివాస రామానుజం జన్మదినం ను పురస్కరించుకొని విద్యార్థులు గణిత దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గణిత విశ్లేషణ సంఖ్య శాస్త్రం అనంత శ్రేణులు అవిరామ బిన్నాలు ప్రదర్శించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో ఎదగాలంటే విద్యార్థులు శాస్త్రవేత్తలు అబ్దుల్ కలాం, శ్రీనివాస రామానుజన్ గార్లను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు గణిత శాస్త్ర ఉపాధ్యాయుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం శ్రీనివాస్ గౌడ్ , ఉపాధ్యాయులు రాములు, వెంకటయ్య, మల్లేష్, సతీష్ ఆంజనేయులు రమేష్ సాదిక బేగం భాగ్యశ్రీ , విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రిస్మస్ కానుకల పంపిణీ



కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్22:

పేద విద్యార్థులకు క్రిస్మస్ కానుకగా వరల్డ్ విజన్ సంస్థ ప్రతినిధులతో కలిసి బహుమతులను స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ అందజేశారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ సంస్థ ద్వారా ఇప్పటివరకు ఎన్నో సహాయాలు పేద విద్యార్థులకు, పేద కుటుంబాలకు ముఖ్యంగా కరోనా సమయంలోను ఆహార ధాన్యాలు పేదలకు అందజేశారు. ఇకముందు కూడా పేద పిల్లల చదువులకు భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా సంస్థ సహాయ సహకారాలు అందుతాయని ఆశిస్తూ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలకు నా వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని కార్పొరేటర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వరల్డ్ విజన్ హైదారాబాద్ మేనేజర్ దీపక్ కుమార్ నాయక్,కో- ఆర్డినేటర్ అరుణ జ్యోతి,చిన్న బాబు,శ్యామ్, స్వరూప,మాధవి,లావణ్య,స్థానిక నాయకులు శేఖర్ గౌడ్,కొయ్యడ జయపాల్,భూపతి అశోక్,సాయి కుమార్,కత్తుల రాజ్ కుమార్,విద్యాసాగర్,దండెం నరేందర్,భాగ్యమ్మ,పర్వీన్,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్వి ఆధ్వరంలో జాతీయ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజం జయంతి వేడుకలు



అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 22

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మండలం ప్రసిద్ధ గణిత శాస్త్ర పితామహుడు, గణితంలో దైవాన్ని చూసిన మహానుభావుడు శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆమనగల్లు మున్సిపాలిటీలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థుల మధ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆమనగల్లు మున్సిపాలిటీ బిఆర్ఎస్ కార్యదర్శి వడ్డేమోని శివకుమార్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సుమన్ నాయక్, మరియు ఎస్ ఓ పద్మ జ్యోతి సునీత, ధనలక్ష్మి ,శోభ, వసంత ,సువర్ణ యాదమ్మ ,సరిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## రామంతపూర్ స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

యాదాద్రి వార్త మిర్రర్:




రామంతపూర్ స్ఫూర్తి మహిళ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్ఫూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా క్రిస్మస్ కేకు కట్ చేసి పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు విద్యార్థులు ప్రదర్శించిన నాటకాలు నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. శాంతా క్లాస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రిన్సిపల్ విజయలక్ష్మి ఏవో అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,

# సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం





-గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి

- దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

కొండమల్లే పల్లి డిసెంబర్ 23 వార్త మిర్రర్

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం అని దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ గారు అన్నారు.గురువారం ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమం భాగంగా కొండమల్లెపల్లి మండలం గన్యానాయక్ తండాలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా తాండలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చింది అని ఆయన తెలిపారు.గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.గ్రామాలు సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.మిషన్ భగీరథ ద్వార ప్రతి ఇంటింటికి సురక్షితమైన తాగు నీరు అందించడం జరిగింది అని ఆయన తెలిపారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా అని ఆయన అన్నారు.ప్రతీ నెల పల్లె ప్రగతి కింద నిధులను మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు.సీఎం కేసీఆర్ వచ్చాక ఆసరా పెన్షన్లు,నిరంతర ఉచిత కరెంటు, ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం చేసుకుంటున్నామంటూ.. ఏ పైరవీ చేయకుండానే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మితోనే ఆడపిల్ల పెళ్లి చేసుకుంటున్నారని ప్రభుత్వ సంక్షేమం అని ఆయన వివరించారు.తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగుతున్నది అని ఆయన పేర్కొన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. అంతేగాకుండా, గ్రామాల్లో నిర్మిస్తున్న వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్ల నిర్మాణం, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను ప్రభుత్వం అందజేస్తున్నదని చైతన్యపర్చాలని కోరారు. ప్రతీ గ్రామంలో రైతులను విజ్ఞానవంతులుగా చేసేందుకు రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని చెప్పాలని కోరారు. పేదింటి అడబిడ్డల పెండ్లి కోసం కల్యాలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచేందుకు కేసీఆర్ కిట్స్ అందజేస్తున్నదని అన్నారు. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చి మౌళికవసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్,రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగా రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు అబ్బానబోయిన శ్రీను,స్థానిక సర్పంచ్ రమావత్ రాములు,మాజీ సర్పంచులు రమావత్ లాలు నాయక్,రమావత్ శ్రీను,రావుల వెంకటయ్య,రమావత్ తూలిసిరామ్,రమావత్ బీమ్ సింగ్,బోడ్డుపల్లి కృష్ణ,భద్రు నాయల్,ముడవత్ పాండు,వెంకటేష్,విరస్వామి,జాగ్ర,ఎంపీడీఓ బాలురాజ్ రెడ్డి,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రంక్ లైన్ పనులు త్వరగా పూర్తి చేయాలి



బీజేవైఎం నాయకులు.. రామకృష్ణారెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్...

బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బీజేవైఎం అధ్యక్షుడు రాళ్ళగుడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రెటరీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ వారికి బడంగ్పేట్ లో ఉన్న 29,23,22,1 నాలుగు డివిజన్లో ట్రంక్ లైన్ పనులు ఎస్ ఎన్ డి పి ద్వారా త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని

బీజేవైఎం నాయకులు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ పనులు పూర్తికాక ప్రజలు నానారకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఎస్ ఎన్ డి పి మరియు మున్సిపల్ అధికారులు ఈ పనులు తొందరగా పూర్తి చేయకపోతే కార్పొరేషన్ లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడికె రవితేజ నెమలి సోను యాదవ్ దేశపాక జగన్ భువనచంద్ర భరత్ ముదిరాజ్ పోరెడ్డి నితిన్ రెడ్డి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## 32 వ సబ్ జూనియర్ కబడ్డీ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లో చెరుకుపల్లి విద్యార్థినుల ప్రతిభ



డిండి డిసెంబర్ 23 వార్త మిర్రర్ :::

ఈ నెల 16 తేది నుండి 19 వరకు మంచిర్యాల లో నిర్వహించిన 33 జిల్లాల కబడ్డీ టోర్నమెంట్ లో నల్గొండ జిల్లా తరపున రాష్ట స్థాయి క్రీడా పోటిల్లో జెడ్పిహెచ్ఎస్ చెరుకుపల్లి విద్యార్థులు శైలజ, శ్రేష్ఠ, అభినయ శ్రీ, రాఘవి... పాల్గొని..అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నల్గొండ జిల్లా జట్టు మొదటి బహుమతి పొందటం లో ముఖ్య పాత్ర వహించటం జరిగింది..... రాష్ట స్థాయి లో మంచి ప్రదర్శన కనపరిచిన విద్యార్థులను పాఠశాల ప్రదానోపాధ్యాయులు అడపాల రాంరెడ్డి పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తిరుపతయ్య, జయరాజు, సృజన, రమాదేవి, వేణు, ప్రభావతి, ధనమ్మ, లాల్ సింగ్, శ్రీనివాస్, రవి, శైలజ, చత్రు అభినందించారు..అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి మాట్లాడుతూ...పాఠశాల పి ఈ టి నిమ్మల లెనిన్ బాబు అవిశ్రాంత కృషి విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక శిక్షణ ఇవ్వటం ద్వారానే విద్యార్థులు విజయం సాధించి జిల్లా కు పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారని పీఈటి లెనిన్ బాబు ను ప్రత్యేకంగా అభినందించారు...

## గణిత శాస్త్రవేత్త 135 జయంతి వేడుకలు



పెబ్బేర్. డిసెంబర్ 22 (వార్త మిర్రర్) విద్యార్థుల్లో గణితం ద్వారా సృజనాత్మకత వెలికి తీయ వచ్చని జిల్లా విద్యా శాఖ అధికారి రవీందర్ అన్నారు.గురువారం పెబ్బేరు పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 135వ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ పాతిమా ఆధ్వర్యంలో ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన కాలంలోనే గణితంలో భారతదేశానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత శ్రీనివాసరా మానుజన్ అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## గర్భిణులకు వరం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్

తుర్కయాంజల్,వార్త మిర్రర్:



గర్భిణులకు వరం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్అనితుర్కయాంజల్ మున్సిపాలిటీ బి.ఆర్.ఎస్ మహిళ అధ్యక్షురా లు అశ్విని అన్నారు.గురువారం ఆమె వార్త మిర్రర్ తో మాట్లాడుతూ రక్తహీనతతో బాధపడుతున్న మహిళల లకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్ పథకాన్ని ప్రారంభించడం వల్ల గర్భిణీ స్త్రీలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

గర్భిణిల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపాలను నియంత్రించేందుకు తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టిందనిపేర్కొన్నారు.బిడ్డ సంరక్షణ కోసం ఇప్పటికే కేసీఆర్ కిట్ పథకం అమలు చేస్తున్న ప్రభుత్వం, తల్లి సంరక్షణ కోసం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం ప్రవేశపెట్టిందని తెలిపారు.

## అయ్యప్ప స్వామి సేవలో అందెల శ్రీరాములు



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్...

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం తిమ్మాపురం గ్రామంలో జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజ ఇరుముడి కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్ఛార్జి అందెల శ్రీరాములు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ శబరిమలై యాత్ర దర్శనం దిగ్విజయంగా పూర్తి చేసుకోని రావాలని కోరుకున్నారు కరోనా లాంటి మహమ్మరి వైరస్ లు మళ్లీ రాకుండా చూడాలని హరిహరసుతుడిని వేడుకున్నారు శ్రీరాములు యాదవ్ ఈ పూజ కార్యక్రమంలో కందుకూరు ఎంపీపీ మంద జ్యోతిపాండు అమరేందర్ రెడ్డి రాజేందర్ రెడ్డ బీజేవైఎం అధ్యక్షుడు లింగం యాదవ్ మహేందర్ వెంకటేశ్ రమేష్ రాము లక్ష్మీ నరసింహ శివ లింగం శ్రీనివాస్ గౌడ్, శంకరయ్య గౌడ్ గురుస్వాములు, అయ్యప్ప భక్తులు సహా బీజేపీ బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనసు తెలిసిన నేత సీఎం కేసీఆర్

**ఎమ్మెల్యే కూసుకుంట్ల క్రైస్తవులకు దుస్తుల పంపిణీ**
**మునుగోడు.వార్త మిర్రర్ :**

కుల మతాలకు అతీతంగా అన్ని మతాలను గౌరవిస్తూ అందరిని సమానంగా చూసే ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని మునుగోడు శాసనసభ్యుడు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలోని సత్య ఫంక్షన్ హాల్ లో జరిగిన క్రైస్తవుల దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిస్మస్ ను సంబురంగా జరుపుకునేందుకే ప్రభుత్వం దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు గత ప్రభుత్వాలకు భిన్నంగా ప్రభుత్వం పండుగ లపై ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు పండుగల నిర్వహణకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి అందరూ సంతోషంగా జరుపుకునేలా చూస్తుందని తెలిపారు గ్రామాల్లోని చర్చిల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు ఈ సందర్భంగా మౌలిక వసతుల ఏర్పాటుకు గాను ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు క్రైస్తవుల స్మశాన వాటిక ఏర్పాటుకు స్థల పరిశీలన చేయాలని స్థానిక ఎమ్మార్వో ను ఆదేశించారు

అంతకుముందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ పనులను పరిశీలించడం పాటు మండల కేంద్రంలోని పలు వార్డులలో పర్యటించి స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు తహశీల్దారు మాలి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాజేందర్ రెడ్డి ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ ఎస్సై దేవి రెడ్డి సతీష్ రెడ్డి ఎంపీఓ సుమలత డిప్యూటీ తహసిల్దార్ నరేష్ స్థానిక సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు కో ఆప్షన్ మెంబర్ ఎండి రఫీక్ మండల పార్టీ అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి నాయకులు అనంత లింగస్వామి బొడ్డు నాగరాజుగౌడ్ ఈద శరత్ బాబు రావిరాల కుమారస్వామి పాస్టర్ పోగపాస్టర్ పోగుల విజయ ప్రసాద్ వివిధ గ్రామాల క్రైస్తవ సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి సైన్స్ ఫెర్



**- దేవరకొండ ఎమ్మెల్యే, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవీంద్ర కుమార్**

**దేవరకొండ డిసెంబర్ 23 వార్త మిర్రర్ :::**

విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి సైన్స్ ఫెర్ ఉపయోగపడుతుంది అని దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలోని బచ్చపాన్ పాఠశాలలో సైన్స్ ఫెర్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని ఆయన అన్నారు.విద్యార్థులలో సృజనాత్మక వెలికితీసేందు సైన్స్ ఫెర్ దోహదపడుతుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, ఎంపీపీ నల్లగసు జాన్ యాదవ్, రైతు బంధు అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పున్న వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్,పొన్నబోయిన సైదులు, ముడవత్ జయప్రకాష్ నారాయణ, వేముల రాజు,తౌఫిక్ ఖాద్రీ,బోడ్డుపల్లి కృష్ణ,గుద్దేటి జంగయ్య, వాస వెంకటేశ్వర్లు,ఈళ్లేందు శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.



# జనం గుండెల్లో జనసేన జెండా నిలిచేలా పోరాడాలి

**-రానున్న ఎన్నికలకు జన సైనికులు సమరభేరి మోగించాలి**
**జనసేన పార్టీ మునుగోడు నియోజకవర్గ కోఆర్డినేటర్ గోకుల రవీందర్ రెడ్డి**

**సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్**

జనం గుండెల్లో జనసేన జెండా దింపాలని రానున్న ఎన్నికల్లో సమరానికి జనసైనికులు సన్నద్ధం కావాలని జనసేన పార్టీ మునుగోడు నియోజకవర్గ సమన్వయకర్త గోకుల రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు.సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన జనసేన పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.అనంతరం వారు మాట్లాడుతూ జనసేన విలక్షణమైన పార్టీ అని, నీతిమంతమైన సేవా భావం గల జనసైనికులతో ఏర్పాటైన పార్టీ అని తెలిపారు. కులాలకు,మతాలకు, ప్రాంతాలకు అతీతంగా జనసేన పనిచేస్తుందన్నారు.ధనం, మద్యం ప్రభావం లేకుండా ప్రజలకు సేవ చేయడం ద్వారానే ప్రజల విశ్వాసాన్ని పొందాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ ఎన్నికల పోరాటంలో నిలబడుతుందని చెప్పారు. జనసైనికులు గ్రామాల్లో సమస్యలను గుర్తించాలని,ఆ సమస్యల పరిష్కారానికి పోరాడాలని కోరారు.జనసేన ను



బలోపేతం చేయడానికి పోలింగ్ బూత్ వారీగా కమిటీలను ఏర్పాటు చేయడానికి సిద్ధం కావాలని మార్గ నిర్దేశం చేశారు.అనంతరం జనసేన పార్టీ మునుగోడు నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియమితుడైన గోకుల రవీందర్ రెడ్డిని సమస్తాన్ నారాయణపురం మండలం జనసేన పార్టీ తరఫున పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నారాయణపురం మండల కమిటీ నాయకులు మేగవత్ రాజు బద్రి, దోటి సాయిరామ్ ముదిరాజ్,విరమళ్ళ లింగ స్వామి, చౌటుప్పల్ మండల ఆధ్యక్షులు పర్నే శివారెడ్డి,పట్టణ అధ్యక్షులు తొర్పునురి లింగస్వామి,జనగామ శంకర్,జనసేన జనగాం గ్రామ నాయకులు,కిరణ్, రాజు, విజయ్,వనం కిరణ్ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాలయాలకు విద్యార్థులకు చేయుతనిస్తున్న కస్తూరి ఫౌండేషన్

**మునుగోడు.వార్త మిర్రర్ :**



కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన లక్ష్యంగా కస్తూరి ఫౌండేషన్ పనిచేస్తుందని చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ అన్నారు గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా కస్తూరి శ్రీ చరణ్ మాట్లాడుతూ 2017లో కస్తూరి ఫౌండేషన్ ప్రారంభించినపుడు విద్యారంగాన్ని సేవా రంగంగా ఎంచుకొని 6 సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.పేదరికంతో ఏ విద్యార్థి కూడా చదువుకు దూరం కావొద్దనే ఉద్దేశ్యంతోనే మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.మన ఊరి బడులను మనమే బాగుపర్చుకోవాలని,తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణం ఉంటుందన్నారు.ఈ విద్యా సంవత్సరంలో మా ఫౌండేషన్ బాలికల విద్యపై,అంగన్ వాడి పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం కస్తూర్బా విద్యాలయాలను పట్టించుకోని మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.నేటి సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు ముందున్నారని గుర్తు చేస్తూ మీరు కష్ట పడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి సమాజ సేవా చేయాలని కోరారు.మనలో బలమైన సంకల్పం ఉంటే ఏదైన సాధించగలమని అదే సంకల్పంతో విద్యార్థులు కష్ట పడి చదివితే మంచి మార్కులు సాధిస్తారన్నారు. కస్తూరి శ్రీ చరణ్ గారి చేతుల మీదగా పాఠశాలోని విద్యార్థినలకు నోట్ బుక్స్,స్టేషనరీ సామగ్రి, జూట్ బాగ్స్,గ్రామర్ బుక్స్,డిక్షనరీ బుక్స్,స్పోర్ట్స్ మెటీరియల్,మైక్ సెట్, ఇంటర్ విద్యార్థినిలకు ఆల్ ఇన్ వన్ లు అందజేశారు. ఈ సందర్భంగా నాలుగు లక్షల 50 వేల రూపాయలతో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేసిన కస్తూరి శ్రీ చరణ్ ను పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థినిలు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎస్సి, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ భిక్షపతి ,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీమతి దర్శనం సైదమ్మ , పాఠశాల ప్రత్యేక అధికారిని సంధ్యారాణి ఫౌండేషన్ సభ్యులు సాగర్ల లింగయ్య , రామకృష్ణ , మహేష్ , రామకృష్ణ , పిన్నింటి నరేందర్ రెడ్డి , జహంగీర్ , దర్శనం వేణు కుమార్ ,పాఠశాల ఉపాధ్యాయులు అయిత గొని రేణుక తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విజ్ఞానం పట్ల శ్రద్ధ పెరిగేలా చూడాలి.. బడంగ్ పేట్ మేయర్



**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్...**

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన గణిత శాస్త్ర ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని గణితశాస్త్ర దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది అని అందులో భాగంగా బాలాపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ అంశాలను తిలకించి విద్యార్థులను అభినందించారు. విజ్ఞానం పట్ల శ్రద్ధ పెరిగేలా ఇటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారి మనోహర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చైతన్య ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ,ఫారెస్ట్, భూములు రీ జాయింట్ సర్వే చేయాలని ఆర్డీవో కి వినతిపత్రం ::::




**దేవరకొండ డిసెంబర్ 23 వార్త మిర్రర్**

పీ.ఏ.పల్లి మండలం అజ్మాపురం గ్రామం కొట్టాల గడ్డ గ్రామంలో పోడు భూములను సాగు చేసుకుంటున్నా రైతులు పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని రెవెన్యూ ఫారెస్ట్ జాయింట్ సర్వే చేయాలని ఆర్డిఓ కి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ వారి తాతల, తండ్రుల నుండి సాగు చేసుకుంటున్న భూములు. రైతులు పోడు భూములకు 390 మంది దరఖాస్తులు చేసుకుంటే కేవలం 15 మందికి మాత్రమే పొజిషన్ చూపించి సర్వే చేసి రిపోర్ట్ చేయటం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.. తక్షణమే రీ సర్వే చేసి రెవెన్యూ భూములను ఫారెస్ట్ భూములు జాయింట్ గా సర్వే చేసి హద్దులు గుర్తించి హక్కు పత్రాలు రెవిన్యూ పట్టాలు ఇవ్వాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పోసుకుల ముత్యాలు అంజయ్య సీనయ్య చెన్నయ్య విజయ్ తదితరులు పాల్గొన్నారు...

# గీత మృతి బాధాకరం

**- దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ :::**

**కొండ మల్లేపల్లి డిసెంబర్ 23 వార్త మిర్రర్ :::**



కొండమల్లెపల్లి మండల కేంద్రానికి చెందిన నల్లగసు గీత మృతి బాధాకరం అని దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం గీత మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఆయన వెంట సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్,రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగా రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు అబ్బానబోయిన శ్రీను,పట్టణ అధ్యక్షుడు ఎలిమినేటి సాయి,ఉప సర్పంచ్ గంధం సురేష్,బోడ్డుపల్లి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## సరైన విద్యుత్ అందించాలని రైతుల ఆందోళన



**సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్**

బోరుబావులకు సరైన విద్యుత్ నీ అందించి సమస్యను పరిష్కరించాలని రైతులు ఆందోళన చేపట్టారు మండలంలోని జనగాం గ్రామంలో సబ్స్టేషన్ ముందు రోడ్డుపై బైఠాయించి మండల విద్యుత్ ఏఈ కి విన్నవించుకున్నారు. అనంతరం రైతులు మాట్లాడుతూ జనగాం రెవిన్యూ పరిధిలో గల రైతుల మోటార్లకు సరైన విద్యుత్ లేక కాలిపోయి పొలాలు ఎండే పోయే పరిస్థితి నెలకొందన్నారు. పొలాలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతులకు నాణ్యతగల 24 గంటల విద్యుత్ ఇవ్వాలని అలాగే మోటార్లకు సరిపడ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. తక్కువ ఓల్టేజ్ సమస్యను పరిష్కరించి రైతులకు ప్రమాదంగా ఉన్న కరెంటు వైర్లను రిపేర్ చేయించాలని వివరించారు.అధికారులు వెంటనే స్పందించి మా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బొంగు బుచ్చయ్య,పి.ముత్యాలు, బి.శంకరయ్య,కె.రాజయ్య, యం.జంగయ్య,టి.శ్రీను, ఎస్.ఉషయ్య,కె.వెంకటేశం జంగయ్య తదితరులు పాల్గొన్నారు

## అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం




సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్:

నిరుపేదలకు ఉచిత వైద్య శిబిరం ఎంతగానో ఉపయోగకరమని,ఆర్థిక స్థోమత లేక ఎంతోమంది అనారోగ్యంతో బాధపడుతున్నారని అలాంటి పేదలకు ఉచితంగా వైద్యం అందించిన కామినేని వైద్య సిబ్బందికి అన్నపూర్ణేశ్వరి ఆశ్రమ నిర్వాహకులు శ్రీశ్రీ శంకరానంద స్వామి కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయితి ఆవరణలో కామినేని హాస్పిటల్ నార్కట్ పల్లి వారి సౌజన్యంతో అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.అధిక సంఖ్యలో పాల్గొన్న గ్రామస్థులకు వైద్యసిబ్బంది అవసరమైన పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కామినేని హాస్పిటల్ వైద్య సిబ్బంది డాక్టర్ క్రాంతి ,డాక్టర్ నిఖిల్, దీపిక, డాక్టర్ విష్ణు ,వి సతీష్, కే శేఖర్, ఎస్ నరేష్, కె నర్సింగ్ రావు, సుప్రియ, సంగీత ,తెలంగాణ బిక్షం,సికిలమెట్ల ప్రభాకర్,విడెం సాయి,ఏపూరి మహేష్,శశికాంత్,శంకర్,కొండ రవి,అధికసంఖ్యలోగ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు జరిగే ధర్నాలు విజయవంతం చేయండి

-రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం, వికారాబాద్ జిల్లాల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు.

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ప్రజలంతా గమనిస్తున్నారు

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్...




మోడీ ప్రభుత్వం 2022 వరకు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్నారు,దేశంలో ఎరువుల ధరలు డీజిల్ పెట్రోల్ ధరలు రెట్టింపు చేయడం ద్వారా వ్యవసాయానికి పెట్టుబడి ఖర్చులు రెట్టింపు చేశారు నల్ల వ్యవసాయ చట్టాలను తెచ్చి రైతుల ఆందోళనలకు కారణమయ్యారు16 నెలలు రైతులు ఢిల్లీని చుట్టుముట్టి ఆందోళనలు చేసి 700 మంది రైతులు అమరులయ్యాక జాతికి క్షమాపణలు చెప్పి మోడీ చట్టాలు ఉపసంహరించుకున్నారు చట్టాలు ఉపసంహరించుకున్నప్పుడురైతులకు ఇచ్చిన హామీలను విస్మరించారు రైతులను మోసం చేయడం మభ్యపెట్టడం తప్ప వారికి మేలు చేయాలన్న ఆలోచన ఏ కోశానా కనిపించడం లేదు మొన్న నల్ల చట్టాలతో రైతుల ఉసురు పోసుకున్నారు నిన్న తెలంగాణ రైతుల పంట కొనకుండా మాది కార్పొరేట్ ప్రభుత్వం అని చాటుకున్నారు. నేడు పంట కల్లాలు వ్యవసాయం లో భాగం కాదనే భావనతో 151 కోట్ల విలువైన పనులు పూర్తి కాగా వాటిని తిరిగి చెల్లించాలంటూ కేంద్రం హుకుం జరిచేయటం శోచనీయం ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తామని ఇచ్చిన ఎన్నికల హామీని తుంగలో తొక్కారు ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి ఉపాధి హామీ పనులను అనుసంధానం చేయాలని అనేక సార్లు కేంద్రాన్ని డిమాండ్ చేసారు పార్టీ పరంగా ప్రభుత్వ పరంగా తీర్మానాలు సైతం చేసి కేంద్రానికి పంపారు రూపాయలు 750 కోట్లతో 89 వేల రైతు కల్లాలను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది ఇతర రాష్టాల్లో చేపలు ఎండబెట్టుకునే కల్లాల నిర్మాణానికి అడ్డు రాని నిబంధనలు తెలంగాణ కు మాత్రం అడ్డొచ్చాయి.రైతు ముఖ్యమంత్రి గా కేసీఆర్ గారు గొప్ప మనసుతో కేంద్రం కొనకున్న యాసంగి ధాన్యం కొనటానికి ముందుకు వచ్చారు తెలంగాణ రాష్ట్రం రైతుల కోసం అమలుచేస్తున్న రైతు బంధు,భీమా 24 గంటల ఉచిత విద్యుత్ నాణ్యమైన విత్తనాలు నకిలీ విత్తనాల పై పిడి యాక్ట్,రైతు వేదికలు తదితర కార్యక్రమాల ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరుస్తుంది.కేంద్రం మాత్రం వ్యవసాయం దండగ అనే రీతిలో కార్పొరేట్ సంస్థల కొమ్ము కాస్తుంది కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రేపు అన్ని జిల్లాల్లో జరిగే మహా ధర్నాలలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి రైతుల పట్ల కేంద్ర బిజెపి విధానాలను దేశ ప్రజలందరూ గమనిస్తున్నారు రైతులకు మేలు చేసే ప్రభుత్వం కేసీఆర్ ది- రైతు వ్యతిరేక ప్రభుత్వం బీజేపీ ది. రైతుల లాభం కోసమే 750 కోట్లతో రైతుకల్లాల నిర్మాణం కేసీఆర్ చేశారు గత 9 ఏళ్లుగా రైతులకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తోంది రైతులు రోడ్డెక్కితేనే మోడీ చెవులకు వినిపించేలా ఉంది వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రోడ్డెక్కి ఆందోళన చేస్తే మోడీ దిగోవచ్చారు.నేడు తెలంగాణ రైతాంగానికి వ్యతిరేకంగా కేంద్రం అవలంబిస్తున్న నిరంకుశ వైఖరి ని ఎండగడుతూ బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో జరిగే ధర్నాలలో రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి దిగిపోయి 20 ఏళ్ళు అయిపోతోంది,కరోనా సమయంలో ఈ ప్రాంత ప్రజలను ఒక్కసారి కూడా పట్టించుకోలేదు ఒక్క హైటెక్ సిటీ బిల్డింగ్ కడితే సైబరాబాద్ అభివృద్ధి జరిగినట్లా తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక చేపట్టిన కార్యక్రమాలు నేడు కనిపిస్తున్నాయి. అని మంత్రి అన్నారు ఈ సమావేశంలో పరిగి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి రాష్ట్ర విద్యా మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

తాజ్పూర్ బిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్



తెలంగాణ రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం బిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు ఇచ్చిన పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రైతు బజార్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించబడును కావున జిల్లాలోని రైతు సంఘం నాయకులు బిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ధర్నాను విజయవంతం చేయాలని విజ్ఞప్తి తాజ్పూర్ బిఆర్ఎస్ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్

## తుక్కుగూడ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన...సబిత

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్...

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో ఆర్ సిఐ గేట్ రావిరాల కమాన్ నుండి కొంగరకలాన్ వరకు 9 కోట్ల 50 లక్షల రూపాయలతో మంజూరైన ఆర్ అండ్ బి రోడ్డు పనులకు రావిర్యాల వాటర్ ట్యాంక్ దగ్గర శంకుస్థాపన చేసిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రోడ్ల విస్తరణ మరమ్మతులకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కి ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రోడ్డు పనులు ఏప్రిల్ వరకు పూర్తి అయ్యేలా చూడాలని అధికారులకు అదేశించమన్నారు.రోడ్డు పనులు ముందుగా సి ఆర్ ఎఫ్ నుండి 30 కోట్లతో చేపట్టాలని భావించిన రావీర్యాల వరకే ఆ నిధులు సరిపోవటంతో ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లగా రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి 9 కోట్ల 50 లక్షలు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజల తరుపున ముఖ్యమంత్రి కేసీఆర్ కి మంత్రి ధన్యవాదాలు తెలిపారు.పిఆర్,ఆర్ అండ్ బి రోడ్ల అభివృద్ధి కి కృషి కృషి చేస్తున్నట్లు తెలిపారు.శంషాబాద్ నుండి కోళ్ల పడకల్ రోడ్డును 14 కోట్లతో విస్తరణ పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు.మహేశ్వరం నుండి తిమ్మాపూర్ రోడ్డు వెడల్పు ప్రతిపాదనలు కూడా పంపినట్లు తెలిపారు.రావీర్యాల నుండి సర్దార్ బాగర్ రోడ్డును కూడా విస్తరిస్తాం అన్నారు.రావీర్యాల చెరువు కట్ట వద్ద బండ్ నిర్మించి సుందరికరిస్తాం అన్నారు.



## మైనార్టీ విద్యార్థులకు స్కాలర్ షిప్ రద్దు చేయడం సరికాదు

-మైనార్టీ నాయకులు యండి. రహీం షరీఫ్.

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్



మైనార్టీ విద్యార్థులకు స్కాలర్ షిప్ రద్దు చేయటం సరికాదని

మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకులు యండి. రహీం షరీఫ్ అన్నారు.అనంతరం మాట్లాడుతూ దేశంలో మైనార్టీల స్కాలర్ షిప్ లను రద్దు చేస్తూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం సరైన పద్ధతి కాదన్నారు.మైనార్టీల స్కాలర్ షిప్ రద్దు విషయం కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేసి మైనార్టీ విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు.

## దొంగల బీభత్సం రెచ్చిపోయిన దొంగలు ఒకేరోజు 10 దుకాణాలు చోరీ చేసిన దుండగులు.




వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 22.

మెట్ పల్లి పట్టణం దొంగల బీభత్సం సృష్టించారు జాతీయ రహదారికి ఇరువైపున ఉన్న దుకాణాల టార్గెట్ చేసుకొని 10 దుకాణంలో చోరీ చేశారు.

సాయికృష్ణ టాకీస్ ప్రక్కన గల అనిల్ ఐరన్ హార్డ్వేర్, వెంకటేశ్వర ట్రేడర్, అగ్రోస్ రైతు సేవ కేంద్రం, కనక సోమేశ్వర కిరణం, పద్మాలయ ఎలక్ట్రానిక్, కావ్య శ్రీ మెడికల్, వాసవి మొబైల్ పాయింట్, మెయిన్ బాక్స్ డ్రెస్సెస్, నాగేంద్ర మెడికల్, వరలక్ష్మి ఫర్టిలైజర్ పలు దుకాణాల తాళాలు పగులగొట్టి చోరీ., జరిగింది ఉదయం వచ్చి చూడగా దుకాణాల తాళాలు పగలగొట్టి వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి దాదాపు 10 లక్షల రూపాయల చోరీ జరిగినట్టు దుకాణాల యజమానులు తెలిపారు .సిఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ మన్మధరావు సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చెరుకుని విచారణ చేసి కెసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు






## రైతు హక్కుల సాధన సమితి చౌటుప్పల్ పట్టణ అధ్యక్షుడుగా అరిగే వీరాస్వామి



చౌటుప్పల్, వార్త మిర్రర్ :

స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా రైతుల బతుకులు మారలేదని,రైతుల పక్షాన సైనికుల్లా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని రైతూహక్కుల సాధన సమితి చౌటుప్పల్ పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన అరిగే వీరస్వామి అన్నారు.

గురువారం తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సప్పిడి లింగారెడ్డి బందరపు రాజుగౌడ్, చేతుల మీదుగా నియామక పత్రం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అరిగే వీరస్వామి మాట్లాడుతూ తనను చౌటుప్పల్ పట్టణ రైతు సమస్యల సాధన సమితి అధ్యక్షుడిగా ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజులలో రైతుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని పార్టీలకతీతంగా రైతులను ఏకతాటిపై నిలిపి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షుడు బందరపు రాజుగౌడ్, ఎస్ లింగోటం గ్రామ శాఖ అధ్యక్షుడు కుర్రాల వెంకటేష్, పాల్గొన్నారు,

## జిల్లెల్ల గ్రామంలో సి.సి రోడ్డు కు భూమి పూజ చేసిన సర్పంచ్ ఎముక జంగయ్య



వార్త,మిర్రర్, కల్వకుర్తి

జిల్లెల్ల గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు శాయ శక్తుల కృషి చేస్తానని జిల్లెల్ల గ్రామ సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు. స్థానిక ఎమ్మెల్యే జి. జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన ఐదు లక్షల రూపాయల వ్యయంతో సీ.సీ రోడ్డు పనులకు గురువారం సర్పంచ్ ఎముక జంగయ్య భూమి పూజ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అనునిత్యం ప్రజల మధ్యన ఉంటూ సమస్యల పరిష్కారం కృషి చేస్తున్నానని కోసం చేస్తున్నానని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్నట్లు సర్పంచ్ ఎముక జంగయ్య తెలిపారు.. వడ్ల పరంధాములు ఇంటి నుండి సలే కిష్టయ్య ఇల్లు మీదుగా దర్గా వరకు రోడ్డు వేయనున్నట్లు చెప్పారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి శోభశేకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పి. పాండు గౌడ్, సెక్రెటరీ ఈ. ఇందిరా, మాజీ సర్పంచ్ వి. ప్రహలడ్ రెడ్డి,వార్డు సభ్యులు కే. నాగమణి, వి.అరునమ్మ, కో ఆప్షన్ సభులు బాల్ జంగయ్య, సుజాత వెంకట్ గౌడ్, పూజారి మురలయ్య, వి. పాండు రంగారెడ్డి, టి ఆర్ ఎస్ యూత్ నాయకులు ముత్యాల రమేష్, కృష్ణయ్య గౌడ్, ఏ.రవి, ఏ యాదయ్య ఉన్నారు

## ఎమ్మెల్యే కొడుకుపై కలెక్టర్ కు ఫిర్యాదు.

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 22.



జగిత్యాల, డిసెంబర్ 22: కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కుమారుడు అధికార కార్యక్రమాల్లో ఎమ్మెల్యే తరహాలో చెక్కులు పంపిణీ చేస్తున్నాడని ఇది రాజ్యాంగ విరుద్ధామంటూ వైఎస్ఆర్ టిపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ కలెక్టర్ కు ఇచ్చిన వినతిపత్రం లో కోరారు. గురువారం కోరుట్ల నియోజకవర్గ పరిధిలో కళ్యాణలక్ష్మి, షాధిముభారక్ చెక్కులను ఎమ్మెల్యే కొడుకు సంజయ్ రావు ప్రజలకు పంపిణీ చేసి రాజ్యాంగ విరుద్ధ వ్యవహారాలకు శ్రీకారం చుట్టడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజల ఓట్లతో గెలుపొందిన ప్రజాప్రతినిధులను అవమానించినట్లని చట్ట విరుద్ధముగా ప్రభుత్వ చెక్కులను ప్రైవేటు వ్యక్తి ఎలా పంపిణీ చేస్తాడని ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ టిపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో కోరారు. ఆయన వైఎస్ఆర్ టిపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ కలెక్టర్ ను కోరారు. ఆయన వెంట నాయకులు కాముని గంగాధర్ ఉన్నారు.

శుక్రవారం23 డిసెంబర్ 2022
వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి



తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 22

రంగాడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం పాతకోట గ్రామ పంచాయతీ చెందిన పాత్లావత్ సోమ్లి %ఎ/శీ% లింగ్య నాయక్ గారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన 20000

వేల రూపాయల) సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పాత్లావత్ సోమ్లికి అందజేసిన ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి మరియు పాతకోట గ్రామ పంచాయతీకి చెందిన గోపాల్ నాయక్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తెల్లవారుజామున 4 గంటలకు పరమపదించిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలుపుతూ 3000 రూపాయలు ఆర్థిక సాయం అందచేసిన ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమంలో పాతకోట సర్పంచ్ అలివేలు సోమలింగం టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు లు మల్లేష్, గోపి నాయక్,వార్డ్ మెంబర్ శ్రీను నాయక్ , రైతు గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమ్మకొండ మల్ రెడ్డి నాయకులు జగన్ నాయక్, దస్రు నాయక్, రమేష్ నాయక్, దాస్యం నాయక్, తదితరులూ పాల్గొన్నారు

## అయ్యప్ప స్వాముల పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 22**



రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామంలో వేదాద్రి శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి గుట్టపై అయ్యప్ప స్వాములు నిర్వహించిన అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్. శ్రీనివాస్ యాదవ్ 50,000 వేల రూపాయలతో అయ్యప్ప పడిపూజ కోసం18 మెట్ల పడిని అయ్యప్ప స్వాములకు అందజేయడం జరిగింది ప్రతి ఒక్కరూ భక్తి భావంతో వెలగాలని దైవభక్తి ఉన్నవారికి సేవా గుణం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీనివాస మూర్తి, పిఏసిఎస్ వైస్ ఛైర్మెన్ కున రవి,ఎంపీటీసీ అంబాజీ,ఉప్ప సర్పంచ్ అజిజ్, జులపల్లి సర్పంచ్ విజయ్ రెడ్డి,వార్డు సభ్యులు,అయ్యప్ప స్వాములు రాధాకృష్ణ స్వామి, మణికంఠ స్వామి,శివ స్వామి,ప్రసాద్ స్వామి,ఆంజనేయులు స్వామి,అయ్యప్ప స్వాములు,భక్తులు ,గ్రామస్థులు,చుట్టు పక్కల గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు

## చింతపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ నూతన కమిటీ నియామకం



చింతపల్లి, వార్త మిర్రర్ డిసెంబర్ 23

చింతపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని గురువారం మండల కేంద్రంలో ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇంచార్జ్ బోడ సునీల్ మాదిగ, దేవరకొండ ఇన్చార్జ్ పోతం సహదేవుడు, జిల్లా నాయకులు ఎర్ర జగన్ చింతపల్లి మండలం కమిటీ ఇంఛార్జ్ లు మాసని పెద్దయ్య మాదిగ, సందే ఏసు మాదిగ పాల్గొని కమిటీ బాధ్యతలు నిర్ణయించారు. చింతపల్లి గ్రామ శాఖ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు ఊరే భాస్కర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిసిద్దే సాయికుమార్ మాదిగ, ఉపాధ్యక్షులు ఎర్ర రాకేష్ మాదిగ, సిద్ధ ప్రవీణ్ మాదిగ, కోశాధికారి సిద్దేశాయి మాదిగ, కార్యవర్గ సభ్యులు కందుకూరి సంజీవ, ఊరే నాగరాజ్, ముదిగొండ శేఖర్, ఐటపాక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**వార్త మిర్రర్ జడ్చర్ల**

రాజాపూర్ గ్రామానికి చెందిన పట్నం రాజు కుమారుడు ప్రమాదవశాత్తు మెడ పైనుంచి పడి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందిన బిల్స్ సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేయడం జరిగింది అంటే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం

పట్నం రాజు కు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన రాజాపూర్ సర్పంచుల సంఘం అధ్యక్షులు బచ్చిరెడ్డి ఎక్స్ ఎంపీపీ రైతు సమన్వయ అధ్యక్షులు నర్సింలు మండల కోఆప్షన్ సభ్యులు అల్తాఫ్ బెగ్, నరహరి వార్డు సభ్యులు అచ్చయ్య, గ్రామపంచాయతీకో ఆప్షన్ సత్తయ్య , జగదీష్,ఎక్స్ సర్పంచ్ కృష్ణా నాయక్, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, చంద్రమౌళి, బాల్రెడ్డి , తదితరులుపాల్గొన్నారు

## అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సహాయం.

వార్త మిర్రర్ జడ్చర్ల



రాజాపూర్ మండల పరిధిలోని మోత్కులకుంటా తండా గ్రామపంచాయతీ లోని మర్రిబాయి తండకు చెందిన కేతవత్ లింగ్య నాయక్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే %దీ=ూ% పార్టీ నాయకులు చించోడ్ అభిమన్యు రెడ్డి తెలియజేయగా వెంటనే స్పందించి సంతాపాన్ని ప్రకటించి, అంత్యక్రియలకు 5000 రూపాయల ఆర్థిక సహాయన్ని యువసేన నాయకుల ద్వారా అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ సభవాట్ రవినాయక్, వార్డమెంబెర్ పార్వతి శ్రీను నాయక్, సక్రు నాయక్, మంగ్య నాయక్, హర్యా, టిక్యా, దేవుజా, డిక్యా, గోపాల్, %బ=ూ% నాయకులు, తాండవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థి ని పై పిచ్చి కుక్క లదాడి.



**వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 22.**

కోరుట్ల పట్టణంలోని హాజీపూర్ ప్రభుత్వ స్కూల్ విద్యార్థిపై కుక్కల దాడి విధి కుక్కలు సైరవిహారం చేస్తున్నాయి గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని పలువురు వాపోతున్నారు విధి కుక్కల దాడిలో చిన్నారి గాయాల పాలవుతున్నారు అధికారులు చొరవ తీసుకొని ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు కాలనీలో ఒంటరిగా వెళ్లాలంటే ఏ క్షణంలో కుక్కలు దాడి చేస్తాయని జనం జంకుతున్నారు పలు సందర్భంలో కుక్కలు కాటుకు గురైన చిన్నారులు ఎండీ సాద్, ఎండీ జి షాన్ ,కు దవాఖాన పాలవుతున్నారు హాజీపూర్ కాలనీలో బాలుడిపై కుక్కలు దాడి చేసి తలా కాళ్లు పై తీవ్రంగా గాయపరిచాయి

**అధికారులు చర్యలు తీసుకోవాలి**

కాలనీలో విధి కుక్కలు సంచరిస్తూ చిన్నారులపై దాడి చేస్తున్నాయి కుక్కలు దాడి చేయడం వల్ల చిన్నారులు బయటకు రావాలన్న భయపడుతున్నారు ఇప్పటికైనా కుక్కల బెడతపై అధికారులు చర్యలు తీసుకోవాలి

హాజీపూర్ యూత్ కార్యవర్గం డిమాండ్ చేస్తుంది

హాజీ పురా ప్రెసిడెంట్.అబ్దుల్ వాసిద్. గౌరవ అధ్యక్షులు మిర్జా ముక్రం బైగ్, ఎండీ నజ్జు, జనరల్ సెక్రటరీ. ఎం ఎ హమీద్,

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతో పాటు క్రిస్మస్ గిఫ్ట్ పంపిణీ చేసిన..సబితా ఇంద్రారెడ్డి



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్...

మహేశ్వరం నియోజకవర్గము మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీతో పాటు క్రిస్మస్ గిఫ్ట్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాలకు సమానంగా గౌరవిస్తూ అండగా నిలబడుతున్నారని అన్నారు.హిందూ ముస్లిం క్రిస్టియన్ మతాల వారిని ప్రభుత్వ పరంగా సమానంగా గౌరవిస్తూ బతుకమ్మ చీరలు రంజాన్ తోఫా క్రిస్మస్ గిఫ్ట్ లు అందిస్తున్నట్లు తెలిపారు.అన్ని మతాలు కులాలు సమాజంలో అందరూ బాగుండాలనే కోరుకుంటాయని శాంతి అహింస సత్యం నిజాయితీ బోధిస్తాయని అన్నారు.త్వరలో పండుగ జరుపుకోనున్న క్రైస్తవ సోదర సోదరీమణులకు మంత్రి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.1500 కుటుంబాలకు క్రిస్మస్ కానుకలు అందిస్తున్నామన్నారు.ఈ ఒక్క రోజే 55 మందికి కళ్యాణాలక్ష్మి షాది ముబారాక్ చెక్కులు అందిస్తుండగా 4 ఏళ్ల కాలంలో 4833 మందికి 48 కోట్ల పై చిలుకు కల్యాణ లక్ష్మి,షాది ముబారాక్ అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్లాల్ డిప్యూటీ మేయర్ విక్రమ్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి పార్టీ అధ్యక్షులు కామేష్ రెడ్డి మాజీ అధ్యక్షురాలు లావణ్య కార్పోరేటర్లు కమిషనర్ అధికారులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య



యాదాద్రి వార్త మిర్రర్

మోటకొండూరు మండలం సికిందర్ నగర్ గ్రామంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య క్రిస్మస్ పండుగ సందర్భంగా జరుగుతున్న ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని,క్రిస్టమస్ కేక్ కట్ చేశారు.ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని దేవుడిని ప్రార్థించారు.ఈ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరిబోయిన మల్లేష్ యాదవ్, ఉప సర్పంచ్ రేగు శ్రీను,ఎన్ఎస్ యూఐ రేగు రమేష్,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు..

## ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ కు పితృవియోగం



రంగారెడ్డి రూరల్.. వార్త మిర్రర్

ఎల్బీనగర్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ సతీమణి బి ఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న తండ్రి గారు పోలాగోని సత్యనారాయణ గౌడ్ 76 సంవత్సరాలు ఈ రోజు వేకువజామున అల్వాల్ లోని వారి నివాసంలో పరమపదించారు. ఈ విషయం తెలుసుకున్న రామ్మోహన్ గౌడ్ అల్వాల్ లోని వారి నివాసానికి వెళ్ళి తన మామ గారైన పోలాగోని సత్యనారాయణ గౌడ్ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అనంతరం సత్యనారాయణ గౌడ్ అంతిమ యాత్రలో పాల్గొనడం జరిగింది.

## లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం




**బాలాపూర్, వార్త మిర్రర్**

జిల్లెలగూడాలో లార్డ్స్ హైస్కూల్ ఘనంగా జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ వార్డ్ కార్పొరేటర్ సిద్దాల బీరప్ప, లార్డ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిద్దాల బీరప్ప మాట్లాడుతూ మ్యాథ్స్ లేనిదే మానవుని మనుగడ లేదన్నారు. మానవుని నిత్యజీవితంలో గణితం తప్పనిసరిగా ఉంటుందన్నారు. శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రతి ఒక్కరూ శ్రీనివాస రామానుజాన్ ని స్ఫూర్తిగా తీసుకొని గణిత శాస్త్రంలో రాణించాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులు తయారు చేసినటువంటి మ్యాథ్స్ మోడల్స్ ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, ప్రిన్సిపల్ సతీష్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘు వేందర్ రెడ్డి



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 22

నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో దుబ్బ బాలస్వామి అనారోగ్యంతో బుధవారం రాత్రి మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ సభ్యుల ద్వారా మృతని కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న దుబ్బ బాలీశ్వ ర్ బార్య జంగమ్మా కు 5,000 వేల రూపాయలు అందజేసారు.అలాగే శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, దగ్గర పాఠశాల దగ్గర,బస్టాండ్,దగ్గర బెంచిలను ఏర్పాటు చేశారు.ఈ

సందర్బంగా గ్రామస్థులు ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రఘు వేంద ర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో

సర్పంచ్ జయమ్మ పర్వతాలు గ్రామ పెద్దల వెంకట్ రావ్ సింగల్ విండో డైరెక్టర్ రాఘ వేందర్ రెడ్డి రైతు సమన్వయ సమితి గ్రామ అద్యక్షులు రాధ కిషన్ గౌడ్ జర్నలిస్ట్ లు మల్లేష్ ముదిరాజ్ గ్రామస్థులు వుమ్మర్ పాషా శ్రీను ముదిరాజ్ ప్రహ్లాద్ ముదిరాజ్ శ్రీరామ్ వంశీ సురేష్ రెడ్డి సుభాష్ నాగరాజు ఫౌండేషన్ సభ్యులు సత్యం రమేష్ నాయక్ కొండల్ యాదవ్ చంద్ర శేఖర్ జగన్ రమేష్ గౌడ్ రాహుల్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

## నూతన ఎస్సై ని సన్మానించిన రాజాపూర్ మండల బిఎస్పి నాయకులు




**వార్త మిర్రర్ జడ్చర్ల**

రాజాపూర్ మండల నూతన ఎస్సై గా పదవి బాధ్యతలు చేపట్టిన వెంకట్ రెడ్డి ని గురువారం బిఎస్పి పార్టీ మండల అధ్యక్షులు కాకరజాల యాదగిరి అధ్వర్యంలో పోలిస్ స్టేషన్ లో మార్యదపుర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాకర్జాల యాదగిరి మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సదా సిద్ధంగా ఉంటామని ఆయన అన్నారు.ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ప్రతి ఒక్కరు పోలిసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు ధార రంచెందర్ రంజిత్,పెద్ద నర్షిములు,జంగయ్య, యాదయ్య,రాములు,మహేష్, వెంకటయ్య,గణేష్,తదితరులు పాల్గొన్నారు